ప్రజాశక్తి
సోమవారం 25 మార్చి 2024 8 పేజీలు
గుంటూరు పల్నాడు






# అంతా గప్‌చుప్!

- తనిఖీల్లో చిక్కకుండా జాగ్రత్తలు
- నగదు, వస్తువుల పంపిణీకి ముందస్తు ఏర్పాట్లు



పల్నాడు జిల్లా విజయపురిసౌత్ వద్ద వాహన తనిఖీలను పరిశీలిస్తున్న పల్నాడు జెసి శ్యాం ప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

సార్వత్రిక ఎన్నికల్లో నగదు, గృహోపకరణాలు, ఇతర విలువైన వస్తువులను ఓటర్లకు పంపిణీ చేయడానికి పలువురు అభ్యర్థులు ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. 2019లో ఎదురైన అనుభవాలతో వైసిపి, టిడిపి అభ్యర్థులు ఈసారి ముందుగానే చెక్‌పోస్టుల వద్ద పట్టుపడకుండా తగిన కసరత్తు చేసినట్టు తెలిసింది. ఈసారి ఎక్కువగా ఆయా నియోజకవర్గాల్లో ఎంపిక చేసిన వ్యక్తుల ద్వారా సొమ్మును స్వల్ప మొత్తాల్లో ఫోన్‌పే, గుగుల్ పే, ఇతర ఆన్‌లైన్ పేమెంట్ వ్యవస్థలను ఉపయోగించుకుంటున్నారని తెలిసింది. రూ.50 వేలు దాటితేనే బ్యాంకులపై నిఘా ఉంటుంది. కానీ రూ.50 వేలలోపు ఎలాంటి పేమెంట్ జరిగినా ఎటువంటి పరిశీలన ఉండదు కనుక ఎవరికి వారు తమకు ఉన్న నెట్ వర్కు ద్వారా స్వల్ప మొత్తాల్లో ఎక్కువ మందికి సొమ్ము బట్వాడాకు అవకాశాలను అన్వేషిస్తున్నారు. అంతేగాక తమకు నమ్మకస్తులైన ద్వితీయ శ్రేణి నేతల వద్దకు ఇప్పటికే స్వల్ప మొత్తాల్లో ఎక్కువ మందికి చేరవేసి ముందస్తు ఏర్పాట్లుపై దృష్టి పెట్టారు.

జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో వివిధ రూపాల్లో గృహోపకరణాలు, వస్త్రాలు పంపిణీ ఇప్పటికే గుట్టుచప్పుడు కాకుండా జరిగిపోయింది. ఒక్కటి రెండు ప్రాంతాల్లో తప్ప ఎక్కడా అధికారులు పట్టుకున్న పరిస్థితి లేదు. వాలంటీర్లతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో బహుమతులు, నగదు పంపిణీ చాలా ప్రాంతాల్లో గప్‌చుప్‌గానే సాగిపోయింది. అయితే కొంత ఎన్నికల షెడ్యూలు వెలువడటానికి ముందే ఈ తంతును నిర్వహించడం వల్ల ఎటువంటి చర్యలకు ఆస్కారం లేకుండా పోయింది. షెడ్యూలు వచ్చిన తరువాత జరిగిన సమావేశాలపై వచ్చిన ఫిర్యాదులు ఆధారంగానే పలువురు వాలంటీర్లపై అధికారులు తొలగింపు వేటు వేశారు. ఉమ్మడి జిల్లాలోని వివిధ సరిహద్దు ప్రాంతాల్లో జరుగుతున్న తనిఖీలలో ఇప్పటి వరకు పట్టుబడిన వస్తువులు, నగదు గతంలో కంటే తక్కువగానే ఉంటోంది. ప్రధానంగా ప్రకాశం బ్యారేజి, కనకదుర్గమ్మ వారధి, పొందుగల, విజయపురిసౌత్, పెనుమూడి, వేటపాలెం, సంతమాగులూరు అడ్డరోడ్డు, చిలకలూరిపేట, పర్చూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన

▶ 2లో




ర్యాలీని ప్రారంభిస్తున్న డిఎంహెచ్ఒ తదితరులు

# క్షయ నిర్మూలనకు సమిష్టి కృషి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రజలకు వ్యాధి పట్ల అవగాహన కల్పించటానికి స్థానిక డిఎంహెచ్ఒ కార్యాలయం నుండి గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వరకూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.విజయలక్ష్మి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం జిజిహెచ్ సుశ్రుత హాల్లో సదస్సు నిర్వహించారు. డిఎంహెచ్ఒ మాట్లాడుతూ 2025 నాటికి క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరు క్షయ వ్యాధి గురించి అవగాహన పెంచుకోవాలని కోరారు. క్షయ వ్యాధి నివారించదగిన జబ్బేనని అన్నారు. ఈ వ్యాధి నిర్ధారణకు ఇప్పుడు సిబినాట్, ట్రూనాట్ వంటి పద్ధతులు వచ్చాయని రెండు గంటల వ్యవధిలోనే వ్యాధి నిర్ధారణ చేసే విధంగా పరీక్షలు ఉన్నాయని వివరించారు. ఈ వ్యాధికి ప్రస్తుతం అన్ని రకాల మందులు ప్రభుత్వ వైద్యశాలలో ఉచితంగా అందచేస్తున్నట్లు చెప్పారు. సదస్సులో జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్, ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డాక్టర్ జి.బాబురావు, ఎన్సిడిసిడి జిల్లా నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఎ.శ్రావణ్‌బాబు తదితరులు ప్రసంగించి క్షయ వ్యాధి గురించి అవగాహన కల్పించారు. ర్యాలీలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, క్షయ నివారణ అధికారి డాక్టర్ డి.శ్రీనివాసులు, డిస్ట్రిక్ట్ న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ జె.త్రివేణి, డాక్టర్ ప్రవీణదీప్తి, విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బందికి షోకాజు నోటీసులు
8లో

మతతత్వాన్ని రెచ్చగొడుతున్న బిజెపి
దేశ పునాదులు లౌకికతత్వం మీద ఆధారపడి ఉన్నాయి : ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిష్టి
5లో

అభ్యర్థుల ఆత్మీయ సమావేశాలు ప్రచారంలో కుటుంబ సభ్యులు
5లో

మరమ్మతులకు మంగళం
7లో



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య

# బిజెపి పాపాల్లో వైసిపి, టిడిపికీ భాగం

- మతోన్మాద బిజెపి కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య
- బలం లేని బిజెపికి ఆక్సిజన్ ఇస్తున్న జగన్, చంద్రబాబు
- సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్, తాడేపల్లి

మతోన్మాద బిజెపి కూటమిని, నిరంకుశ వైసిపిని ఓడించాలని, సిపిఎం, 'ఇండియా' ఫోరం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వి.కృష్ణయ్య పిలుపునిచ్చారు. ఇంధన, నిత్యావసర ధరలు పెంచిన పాపం బిజెపిదైతే దానితో అంటకాగిని వైసిపి, టిడిపి, జనసేన కూడా అందుకు బాధ్యత వహించాలని అన్నారు. మంగళగిరి మండలం ఆత్మకూరు, తాడేపల్లి పట్టణంలోని నులకపేట రామయ్యకాలనీలో సిపిఎం విస్తృత సమావేశాలు ఆ పార్టీ నాయకులు మొసలి పకీరయ్య, వి.దుర్గారావు అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఆయా సమావేశాల్లో కృష్ణయ్య మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల బాండ్ల రూపంలో కోట్లాది రూపాయల అవినీతికి పాల్పడిందని, ఈ విషయాలపై ప్రజల దృష్టి పడకుండా ఉండేందుకు ప్రతిపక్ష నాయకులను అక్రమంగా అరెస్టులు చేయిస్తోందని అన్నారు. అప్రజాస్వామ్యానికి, నిరంకుశానికి ఇవి తార్కాణాలన్నారు. దేశ వనరులను కార్పొరేట్ సంస్థలకు కట్టబెడుతున్న బిజెపి అదే సమయంలో ప్రజల్లో మత చిచ్చు రేపుతోందని విమర్శించారు విభజన చట్టం హామీ ప్రకారం రాష్ట్రానికి రావాల్సి నిధుల్లో ఒక్క పైసా కూడా ఇవ్వకుండా తీవ్ర అన్యాయం చేసిందని, పోలవరం ప్రాజెక్టు, రాజధాని నిర్మాణం, కడప స్టీల్ ఫ్యాక్టరీ, దుగ్గరాజపట్నం పోర్టు, కేంద్ర విద్యా సంస్థలు ఇవేవీ నిర్మాణానికి నోచలేదని అన్నారు. బిజెపి పదేళ్ల పాలనలో పెట్రో ధరలు, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెంచారని, కార్పొరేట్లకు అనుకూలంగా చట్టాలను మార్చారని దుయ్యబట్టారు. పంటలకు మద్దతు ధరల చట్టం హామీ అమలు కోసం ఢిల్లీలో సంయుక్త కిసాన్‌మోర్చా ఆధ్వర్యంలో ఉద్యమిస్తున్న రైతులపైనా అణచివేతకు పాల్పడుతోందన్నారు. కేంద్ర దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తూ ప్రతిపక్షాలపై దాడులకు తెగబడుతోందన్నారు. బిజెపిని, దానితో జతకట్టిన పార్టీలను ఓడించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని చెప్పారు. ఎన్నికల బాండ్ల పేరుతో బిజెపితో సహా రాజకీయ పార్టీలన్నీ రూ.వేలకోట్లు స్వాహా చేశాయని, ఎన్నికల బాండ్లను తిరస్కరించిన పార్టీలు వామపక్షాలేనని చెప్పారు. కేరళలో 18 రకాల నిత్యావసర సరుకులను అక్కడ ప్రభుత్వం తక్కువ ధరకే అందజేస్తుందని, అదే విధానాన్ని రాష్ట్రంలో ఎందుకు అమలు చేయరని ప్రశ్నించారు. రాష్ట్రం, కేంద్రం ఒక చేత్తో పది రూపాయలు ఇస్తూ మరో చేత్తో వంద రూపాయలు లాగేసుకుంటున్నాయని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ గ్యాస్, కరెంటు ఛార్జీలు, చెత్త పన్ను, ఇంటి పన్నులు విపరీతంగా పెంచారని ఆందోళన వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అనేక ప్రజా వ్యతిరేక బిల్లులకు వైసిపి, టిడిపి మద్దతిచ్చాయని, ఈ ఎన్నికల్లో ఆ పార్టీలకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేసిన నరేంద్ర మోడీతో కూటమి కట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి వైపు ఎలా నడిపిస్తారని టిడిపి, జనసేనను నిలదీశారు. రాష్ట్రంలో ఏ మాత్రం బలం లేని బిజెపికి జగన్, చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారన్నారు. మనువాద రాజ్యాంగాన్ని తీసుకురావడానికి బిజెపి ప్రయత్నిస్తుందని మండిపడ్డారు. మద్యాన్ని నిషేధించాకే ఓట్లు అడుగుతామని గత ఎన్నికలప్పుడు చెప్పిన వైసిపి ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని ఓట్లడుగుతుందని ప్రశ్నించారు. సమస్యలను పరిష్కరించాలని కోరిన ప్రతి ఒక్కర్నీ నిరంకుశంగా అణచివేస్తూ

▶ 2లో



**రంజాన్ వేళలు**

ఇఫ్తార్ (సోమవారం సాయంత్రం) : 6.25

సహరీ (మంగళవారం ఉదయం) : 4.52



విలేకరులతో మాట్లాడుతున్న కిలారు రోశయ్య

## తెనాలిలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తా: రోశయ్య

ప్రజాశక్తి-తెనాలిరూరల్

రాజధాని ఏర్పాటుకు 1500 ఎకరాలు సరిపోతాయి కానీ 55 వేల ఎకరాలు అవసరం లేదని, కేవలం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడానికే ప్రతిపక్షాలు అమరావతిని ఎంచుకున్నాయని వైసిపి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కిలారు వెంకట రోశయ్య విమర్శించారు. తెనాలి పర్యటనలో భాగంగా ఎపి వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ సభ్యులతో జరిగిన ఇష్టాగోష్టి కార్యక్రమంలో ఆదివారం ఆయన పాల్గొన్నారు. రోశయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల కోరిక మేరకు తెనాలిలో ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా కళలకు కాణాచిగా ఖ్యాతి గాంచిన తెనాలి కళారంగాన్ని ప్రోత్సహించి అభివృద్ధిలోకి తీసుకువస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి తీసుకున్న మూడు రాజధానుల నిర్ణయం భవిష్యత్తులో వివాదాలు రాకుండా ప్రాంతాలవారీగా తీసుకున్న నిర్ణయమేనని స్పష్టం చేశారు. స్థానికులకు అవకాశం కల్పిస్తే అభివృద్ధి శం వేగంగా ముందుకెళుతుందని అన్నారు. విజిటింగ్ వీసా పేరుతో వచ్చిన నేతలతో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జర్నలిస్ట్ కనపర్తి రత్నాకర్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నాయకులు తెనాలి నియోజకవర్గ అధ్యక్షులు పుట్టా పున్నయ్య, కార్యదర్శి ఎస్ఎస్ జహీర్, ఉపాధ్యక్షులు అచ్యుత సాంబశివ రావు పాల్గొన్నారు.



## 1 వార్డులో అభివృద్ధి,సంక్షేమంతో లబ్ది

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కుల, మత పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అంద జేయడం ఒక్క వైసిపి ద్వారానే సాధ్యపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి 1వ వార్డులో ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా లబ్దిదారులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాము అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి పలు రకాల కార్యక్రమాల పేరిట ప్రజ ల్లోనే ఉన్నామని చెప్పారు. గడప గడపకు కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులు పూర్తి స్థాయిలో సకాలంలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామని గుర్తు చేశారు. నియోజకవర్గంలో వైసిపిని మరింత బలోపేతం చేయాలని, రానున్న సాధారణ ఎన్నికల్లో ఘన విజయం సాధించేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని కోరారు.

## టాటా లైఫ్ ఇన్సూరెన్స్ నూతన పథకం

ప్రజాశక్తి - విజయవాడ

ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఎ), రైజింగ్ ఇండియా పేరుతో నూతన పథకం తీసుకు వచ్చినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసి డెంట్ హర్షద్ పాటిల్ తెలిపారు. నగరంలోని టాటా లైఫ్ ఇన్సూరెన్స్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. నూతన పథకం ద్వారా ఫండ్ రైజింగ్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కొత్త ఫండ్ ఆఫరింగ్ ఈనెల 31వ తేదీ వరకు తెరచి ఉంటుందని తెలిపారు.

# అసమానతలు లేని సమాజం రావాలి

ప్రజాశక్తి - చేబ్రోలు

మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడటమే భగత్ సింగ్ కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని సిఐటియు జిల్లా అధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం చేబ్రోలులో భగత్ సింగ్ వర్ధంతి సభకు సిహెచ్ హనుమంతరావు అధ్యక్ష త వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అస మానతలు లేని సమాజం రావాలని దాని కోసం కోసం పనిచేసిన భగత్ సింగ్ స్ఫూర్తితో నేడు దేశంలో ఎదుర్కొంటున్న అవినీతి, మతోన్మాదంపై పోరాటం చేయా ల్సిన అవసరం ఉందని అన్నారు. చిన్న వయసులోనే స్వాతంత్రోద్యమంలో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడిన భగత్ సింగ్ నేటి యువతకు ఆదర్శవని, అటువంటి భగత్ సింగ్ ఆశయాల సాధన కోసం యువత పునరుంకేతమవ్వాలని పిలుపు నిచ్చారు.

సిఐటియు కార్యదర్శి హనుమంతరావు మాట్లాడుతూ బిజెపి అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను భగత్ సింగ్ స్ఫూర్తితో తిప్పి కొట్టాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి ఆదిశేషు, మస్తాన్వలి, రాజు తదితరులు పాల్గొన్నారు.




భగత్ సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సిఐటియు నాయకులు

# బిజెపి పాపాల్లో వైసిపి, టిడిపికీ భాగం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు. మంగళగిరి నియోజకవర్గంలో సిపిఎం అనేక పోరాటాలు చేసిందని, రైతు సమస్యలపైనా, ఇళ్ల పట్టాల కోసం, చేనేత కార్మికుల సమస్యలపైన, వ్యవసాయ కూలీలు, కార్మికుల సమస్యలపైనా నిరంతరం పోరాడుతోందని గుర్తు చేశారు. ఈ ఎన్నికల్లో ఇండియా ఫోరం, సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ రైతుల సమస్యల పరిష్కారానికి సిపిఎం నిరంతరం కృషి చేస్తోందని,




ఆత్మకూరు సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం గుంటూరు జిలా కార్యదర్శి పాశం రామారావు



దళితులు, బలహీనవర్గాల సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహించిందని చెప్పారు. మంగళగిరి నియోజకవర్గంలో వేలాది మంది పేదలకు ఇళ్ల పట్టాలిప్పించడానికి పోరాడిందన్నారు. ప్రజల మధ్య ఉంటూ నిత్యం వారి కోసం పోరాడే సిపిఎం, వామపక్ష పార్టీ, ఇండియా ఫోరం అభ్యర్థులకు ఎన్నికల్లో మద్దతుగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఇ.అప్పారావు, సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు, జెవి రాఘవులు, పి.బాలకృష్ణ, మంగళగిరి, తాడేపల్లి రూరల్ మండల కార్యదర్శులు ఎం.జ్యోతిబసు, డి.వెంకటరెడ్డి, తాడేపల్లి పట్టణ కార్యదర్శి బి.వెంక టేశ్వర్లు, నాయకులు యు.దుర్గారావు, పి.ప్రసాదు, సిహెచ్.సీతా రామాంజనేయులు, వి.సాంబశివరావు, సిహెచ్.జనార్ధనరావు, జి.అజయ్ కుమార్, బి.రాంబాబు, ఎస్కె బాష పాల్గొన్నారు.

# భూ హక్కు చట్టం పేరుతో జగన్ కుట్ర : టిడిపి

ప్రజాశక్తి - నరసరావుపేట

భూ హక్కు చట్టం పేరుతో ప్రజల స్థిరాస్తులను లాక్కునేందుకు జగన్‌రెడ్డి కుట్ర పన్నారని డాక్టర్ చదలవాడ అరవింద బాబు విమర్శించారు. నరసరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజల ఆస్థులకు రక్షణ లేకుండా పోయిందని నరసరావుపేట కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అరవింద బాబు ఆవేదన వ్యక్తం చేశారు.కడప జిల్లా,ఒంటిమిట్ట మండలం,కొత్త మాధవరంలో బీసీ చేనేత కుటుంబానికి చెందిన పాలా సుబ్బారావుకు చెందిన మూడెకరాల భూమి వైసీపీ పార్టీకి చెందిన నాయకులు లాక్కోవడంతో మొత్తం కుటుంబం ఆత్మహత్యకు పాల్పడ్డారని, ప్రజల ఆస్తులు ఏవిధంగా అన్యాక్రాంతం అవుతున్నాయో చెప్పడానికి ఇదొక క్లాసిక్ ఉదాహరణ అని వివరించారు.మూకుమ్మడిగా చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. 'కొత్త మాధవరానికి చెందిన పాలా సుబ్బారావు చేనేత కార్మికుడని సుబ్బారావు నాన్న పేరుతో ఒంటిమిట్ట గ్రామంలోని సర్వే




నెం.2187/2, ఖతా నెం.1712 లో 3.10 ఎకరాల భూమి ఉందన్నారు.ఈ భూమి కొత్తగా వస్తున్న తిరుపతి-కడప ఎక్స్ ప్రెస్ వే ప్రక్కనే ఉండటంతో దాని విలువ కోట్లలోకి వెళ్లింది.దీంతో ఆ భూమిపై వైసీపీకి చెందిన కట్టా శ్రావణి కుటుంబం కన్నేసిందన్నారు. వెంటనే ఎమ్మార్వోను ప్రలోభ పెట్టి ఆ మొత్తం భూమిని కట్టా శ్రావణి పేరు మీదకు మార్చుకున్నారన్నారు. ఒక పేద చేనేత కార్మికుడికి చెందిన మూడ ెకరాల భూమిని అధికారం అడ్డంపెట్టుకుని లాక్కో వడం మనస్థాపానికి చెందిన సుబ్బారావు ఒంటి మిట్ట చెరువు ప్రక్కగా వెళుతున్న రైల్లే ట్రాక్‌పై ఆత్మహత్య చేసుకోగా ఆయన సతీమణి పద్మావతి,కుమార్తె వినయ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారని వివరించారు.రెవెన్యూ రికార్డులు తారుమారు చేసి వైసీపీ ఏ విధంగా బీసీల భూములు లాక్కుంటున్నారో రాష్ట్రంలోని బీసీలు అర్థం చేసుకోవాలన్నారు.సుబ్బారావు మరణవాఙ్మూలం చదువుతుంటే హృదయ విధారకంగా ఉందని వాపోయారు. ఇది జగన్ రెడ్డి చట్టం చేసిన హత్యలు కావా జగన్ రెడ్డి తీసుకొచ్చిన భూ హక్కు చట్టం చాలా ప్రమాదకరమైనది. జగన్ రెడ్డి మరలా అధికారంలోకి వస్తే రానున్న రోజుల్లో ఎవరి ఆస్తి ఎవరి చేతిల్లో ఉంటుందో తెలియని పరిస్థితి. ప్రజల ఆస్తి హక్కును కాలరాస్తున్నారు. ఏ రాష్ట్రమూ ఇంతటి ప్రమాదకర చట్టం చేయలేదు.పౌరుల భూహక్కుల్ని సివిల్ కోర్టులు రక్షిస్తున్నాయి. కోర్టుల రక్షణను తొలగించడానికే రెవెన్యూ అధికారులకు సివిల్ కోర్టు అధికారాలను కట్టబెడుతూ ఈ చట్టం తెచ్చారు.ఈ నల్లచట్టంతో జగన్ రెడ్డి, ఆయన ముఠా భూముల్ని ఇష్టారీతిన కొట్టేయడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారని ఆరోపించారు. ల్యాండ్, శాండ్, వైన్, మైన్ మాఫియాలతో రాష్ట్రాన్ని దోచుకున్న జగన్ రెడ్డి ప్రజల స్థిరాస్తులపై పడ్డారని మండిపడ్డారు.

## అంతా గప్‌చుప్!

(మొదటి పేజీ తరువాయి)

చెక్‌పోస్టుల్లో సిబ్బంది నిత్యం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఇప్పటికే ఒక్కో అభ్యర్థి రోజుకు కనిష్టంగా రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు ఖర్చు చేస్తున్న పరిస్థితులున్నాయి. ఆత్మీయ సమావేశాల పేరుతో నిర్వహిస్తున్న విందు, వస్తువుల పంపిణీ యథేచ్ఛగా జరుగుతోంది. గుంటూరులో ప్రతి అభ్యర్థి కార్యాలయంలో ఉదయం ఆల్పాహారం, మధ్యాహ్నం భోజనాలు పెద్ద ఎత్తున ఏర్పాట అవుతున్నాయి. ఈ విషయంలో వైసిపి, టిడిపి పోటాపోటీగా తమ వంతు ఆకర్షణీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. భారీగా ఖర్చు చేస్తున్న అభ్యర్థులపై యంత్రాంగానికి పరిశీలన లేదు. అంతేగాక నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి మాత్రమే అభ్యర్థుల వ్యయం గణిస్తామని అధికారులు చెబుతున్నారు. ఇప్పటి వరకు ఖర్చు చేస్తున్న రూ.కోట్ల నగదు ఏ తనిఖీల్లో పట్టుబడకుండా ఎటు వెళ్తున్నాయన్నదీ పెద్ద ప్రశ్నగా ఉంటోంది.

## నులకపేటలో కొవ్వొత్తులతో నిరసన

ప్రజాశక్తి - తాడేపల్లి

రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మం డలం కొత్త మాధవరంలో వైసీపీ నేతల భూదా హానికి చేనేత కుంటుంబం ఆత్మహత్య చేసు కోవడాన్ని నిరసిస్తూ నులకపేటలో చేనేత కార్మి కులు, బీసీలు, స్థానికులు ఆదివారం రాత్రి కొవ్వొ త్తులతో ప్రదర్శన చేశారు. ఆత్మహత్యలకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలంటూ డిమాండ్ చేశారు. ఇది ముమ్మాటికి వైసీపీ ప్రభు త్వం చేసిన హత్యేనన్నారు.

ఎన్నికల కోడ్ వచ్చినా వైసీపీ నేతల ఆగడాలకు అడ్డుకట్ట పడలేడటం లేదన్నారు. గతంలోనూ నందం వెంకట సుబ్బయ్యను, రేపల్లెలో అమర్ నాథ్‌ను హతమార్చారని, ఈ ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెబుతారని అన్నారు.



## పురుగుల మందు తాగి భర్త ఆత్మహత్య

ప్రజాశక్తి-ప్రత్తిపాడు



దొప్పలపూడి రాజేష్

భార్యాభర్తల మధ్య మనస్పర్థల కారణంగా పురుగుల మందు తాగి భర్త మృతి చెందిన సంఘటన ప్రత్తిపాడు మండలంలోని గొట్టి పాడులో చోటు చేసుకుంది. ఎస్ఐ తెలిపిన వివరల ప్రకారం గొట్టి పాడుకు చెందిన దొప్పల పూడి రాజేష్ (35)కి తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన జాడ దుర్గతో తొమ్మిదేళ్ల క్రితం వివాహమైంది. వారికి ఇద్దరు ఆడపిల్లలు. సుమారు ఏడు నెలలుగా వారి మధ్య మనస్పర్థల కారణంగా, భార్య పుట్టింటికి వెళ్ళింది. తిరిగి కాపురానికి రానని చెప్పింది. పదిహేను రోజుల క్రితం భార్యను కాపురానికి రమ్మని అడిగేందుకని పెద్ద మనుషులతో కలసి రాజేష్ వెళ్లాడు. అతనితో గొడవపడిన భార్య, అతనిని అందరి ముందు దుర్భాష లాడింది. రాజేష్ అత్త, బావమరిది, భార్య బంధువులు కూడా దుర్గకే వత్తాసు పలికారు. దీంతో, మనస్తాపం చెందిన రాజేష్ ఈ నెల. 23న ఉదయం 10.30 గంటల సమయంలో గొట్టిపాడులోని తన ఇంట్లోనే పురుగుల మందు తాగాడు. వాంతులు చేసు కొంటున్న అతన్ని, చుట్టుప్రక్కల వారు చూసి, అతన్ని చికిత్స నిమిత్తం ప్రత్తిపాడు గవర్నమెంట్ ఆసుపత్రికి, మెరుగైన చికిత్స కోసం గుంటూరు గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతున్న రాజేష్ ఆదివారం చనిపోయినట్లు ఆసుపత్రి నుండి సమాచారం అందిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## ముంబైలో పెదకూరపాడు నేతల అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

అమరావతిలో ఇటీవల వైసిపి కార్యాలయం తగెలబెట్టిన కేసులో టిడిపి నేతలు కంచేటి సాయి, దండా నాగేంద్ర, జాని పోలీసులు ముంబాయిలో ఇటీవల అరెస్టు చేశారని పెదకూరపాడు టిడిపి ఇంఛార్జి భాష్యం ప్రవీణ్ ఆదివారం గుంటూరులో మీడియాకు తెలిపారు. వీరి అరెస్టు అక్రమన్నారు. పెదకూరపాడు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వల్ల వీరికి ప్రాణహాని ఉందన్నారు. పెదకూరపాడులో రౌడీ రాజ్యం నడుస్తోందన్నారు. టిడిపి నేతలను బెదిరిస్తున్నారని పార్టీ మారాలంటూ ఒత్తిడి చేస్తున్నారని ప్రవీణ్ తెలిపారు. వైసిపి కార్యాలయాన్ని తగుల బెట్టిన కేసులో కంచేటి సాయి, దండా నాగేంద్ర, జానీలను ముంబై లో అరెస్టు చేశారని తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆయన తెలిపారు. సాయి ఇంటికి గతంలో ఎమ్మెల్యేకుమార్డు కల్యాణ్ రౌడీలను తీసుకువెళ్లి బెదిరించారని తెలిపారు. గతంలో సాయి ఎమ్మెల్యే అనుచరుడే. పార్టీ మారినందుకు అతన్ని ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు.

## 24 వ వార్డులో టిడిపి నేతల ప్రచారం

ప్రజాశక్తి - మాచర్ల



స్థానిక 24వ వార్డులో టిడిపి నాయకులు 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి టిడిపి అభ్యర్థి బ్రహ్మారెడ్డిని గెలిపించాలని కోరారు. నాయకులు ఎనమల కేశవరెడ్డి, విద్యాధరణ మురళి, కుర్రి శివారెడ్డి, మద్దిగపు వెంకట్రాంరెడ్డి పాల్గొన్నారు.



## పొన్నూరులో పోలీసు కవాతు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో ఆదివారం అర్బన్ సీఐ పి.భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసు కవాతు నిర్వహించారు. పాత పొన్నూరు, షరాఫ్ బజార్, కసుకరు రోడ్డు, అంబేద్కర్ కాలనీ, నేతాజీ నగర్ ప్రాంతాలలో కవాతు నిర్వహించారు. ప్రజలు ఎటువంటి భయ భ్రాంతులకు గురికాకుండా స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్సై రాజకుమార్, ప్రత్యేక బలగాలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

తప్రజాశక్తి - మాచర్ల



షేక్ యాసిన్

మాచర్ల పట్టణంలోని మండాది రోడ్ లో కోళ్ల ఫారం సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలయ్యాయి. షేక్ యాసిన్ (32), షేక్ జానీ లు ద్విచక్ర వాహనంపై దుర్గి పట్టణంలోకి వస్తుండగా కోళ్ల ఫారం సమీపంలో అడ్డంగా వచ్చిన ఆవులను తప్పించబోయి వారు కింద పడిపోయారు. ఆ వాహనంపై వెనక కూర్చున్న యాసిన్ తల రోడ్డుకు కొట్టుకోవడంతో అక్కడికక్కడే చనిపోయారు. జానీకి స్వల్ప గాయాలయ్యాయి. పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

### ఆటో బోల్తా..

ప్రజాశక్తి-నాదెండ్ల

ఆటో బోల్తా పడి మైనర్ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని నాదెండ్ల ఎన్ను గుంపాలెం గ్రామాల మధ్య ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం మృతుడు ఇర్లపాడుకి చెందిన ఎటి రాకేష్ (15) గా గుర్తించారు. డీజే సామాగ్రి లోడింగ్ కోసం ఇర్లపాడు నుండి నాదెండ్ల వస్తుండగా నాదెండ్ల శివారులో అదుపు తప్పి పక్కనే ఉన్న పంట కాలువలోకి వారి వాహనం దూసుకెళ్లింది. ప్రమాద స్థలంలోనే అతను మృతి చెందాడు.



నాదెండ్ల శివారులో పంట కాల్వలో ఆటో

## మానసిక సమస్యలపై సెమినార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



చిన్న పిల్లల్లో వచ్చే మానసిక సమస్యలు, నూతన చికిత్స విధానాలు అనే అంశం పై సెమినార్ ఆదివారం ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో లో మానసిక వైద్య విభాగం ఆధ్వర్యం లో జరిగింది. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. చిన్న పిల్లలో నేటి సమాజంలో ఎన్నో రకాలైన మానసిక సమస్యలు చూస్తున్నామని ఆయన చెప్పారు. వీటిని అరికట్టే బాధ్యత యువ వైద్యులకు ఎంతో ఉందని ఆయన చెప్పారు పిల్లలతో పాటు తల్లి తండ్రులను కూడా వైద్యం లో భాగం చెయ్యాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో 11 మెడికల్ కళాశాల మానసిక వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. వైద్యులు ఉమాజ్యోతి, శ్రీధర్, వెంకట కిరణ్, సాయి కిరణ్ పాల్గొన్నారు.

## 'పొన్నూరును మరింత అభివృద్ధి చేస్తా'

ప్రజాశక్తి-చేబ్రోలు



పొన్నూరు నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళీకృష్ణ ఆదివారం మండలంలోని వేజెండ్లలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. రానున్న ఎన్నికల్లో తను ఆదరిస్తే పొన్నూరును మరింతగా అభివృద్ధి చేస్థానని అన్నారు. గ్రామం లోని ప్రజల సమస్యలు అవసరాలకు అను గుణంగా సేవ చేస్తానని చెప్పారు. ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రచారం చేశారు.

# పెద్ద వయసులో ఎక్కువగా స్వర సమస్యలు: డాక్టర్ ఫణీంద్ర

ప్రజాశక్తి-గుంటూరు



మాట్లాడుతున్న డాక్టర్ ఫణీంద్రకుమార్

పెద్ద వయస్సులో వారి స్వరపేటికల కండరాలు పటుత్వం కోల్పోవటం వల్ల ఎక్కువగా స్వర సమస్యలు వస్తాయని, వాటిని నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని ప్రముఖ ఇఎన్‌టి సర్జన్ డాక్టర్ వి.ఫణీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం అవగాహన కార్యాలయంలో నిర్వహించిన ఆరోగ్య సభలో ఆయన మాట్లాడుతూ బొంగురుగొంతు, హీనస్వరం, ఎక్కువగా పొలమారటం, మగవారికి ఆడగొంతు, ఆడవారికి మగగొంతు లాంటివి స్వర సమస్యలుగా గుర్తించబడ్డాయన్నారు. అయితే గొంతు క్యాన్సర్‌ని గుర్తించటంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఊపిరితిత్తుల్లో శక్తి కోల్పోవటం, స్వరనాడులలో నరాల బలహీనత, స్వర పేటికలో కణతులు, కైవారాలు దాటి బొంగురు గొంతు ఉండటం జరిగితే స్వరపేటిక క్యాన్సర్ కాదని నిర్ధారించుకోవాలన్నారు. నోటి క్యాన్సర్, స్వరపేటిక క్యాన్సర్ మధ్య తేడా గుర్తించి, తగు వైద్యం తీసుకోవాలని చెప్పారు. మంచి ఆరోగ్య అలవాట్లు, నిత్య వ్యాయామం, మాటలు, పాటలతో కాలక్షేపం, తరచూ మంచినీరు త్రాగటం, నొప్పులకు, అలర్జీలకు తరచూ మందులు ఎక్కువగా వాడకుండా ఉండటం, తదితరాలతో స్వర సమస్యలు రాకుండా చూసుకోవచ్చన్నారు.

స్వర సమస్యలకు ఆధునిక పరీక్షలు, ట్రీట్‌మెంట్లు అందుబాటులో ఉన్నాయని, సరైన సమయంలో గుర్తిస్తే సులభంగా నయం చేసుకోవచ్చన్నారు. పుట్టుకతో మూగ, చెవిటి వారికి పూర్తిగా నయం చేయవచ్చన్నారు. సభలో డాక్టర్ వి.ఫణీంద్రకుమార్‌ను సంస్థ సభ్యులు సన్మా నించారు. కార్యక్రమంలో ఆర్.బిక్షపతి, యం.భాస్కర్‌రెడ్డి, వివి.రావ్ ప్రసంగించారు.

## వినుకొండలో ఎమ్మెల్యే ప్రచారం

ప్రజాశక్తి - వినుకొండ



పట్టణంలోని రెండో వార్డ్ సీతయ్య నగర్ లో ఆదివారం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే ప్రజలతో మాటాడుతూ గతంలో పెన్షన్ల కోసం లైన్లో నిలబడి ఎన్నో ఇబ్బందులు పడేవారిని ఇప్పుడు ఆ అవసరం లేకుండా ఇంటి వద్దకే పెన్షన్లు ఇప్పిస్తున్నామని, పలు పథకాల ద్వారా ప్రజలను ఆదుకోవడం జరిగిందని వివరించారు. నాడు-నేడు పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మార్చామని చెప్పారు.



భోజనం వడ్డిస్తున్న కన్నా లక్ష్మీనారాయణ, శ్రీకృష్ణదేవరాయలు

## ఈద్గాలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

సోదర భావంతో సమామాజంలో ప్రతి ఒక్కరిని కలుపుకుపోవడమే ఇస్లాం అని సత్తెనపల్లి నియోజకవర్గ టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి పట్టణంలోని ఈద్గాలో ఆదివారం రాత్రి ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో కన్నా లక్ష్మీనారాయణ, నర్సరావుపేట పార్లమెంటు అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు, శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ నాయకులు దళిత మైనారిటీ నాయకులు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది: టిడిపి

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ కొత్తపేటలోని కాకతీయ కోపరేటివ్ బ్యాంక్ కాన్ఫరెన్స్ హాల్లో ఆదివారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాలు విచ్చలవిడిగా దొరుకుతున్నాయని, తాజాగా డ్రగ్ హబ్ గా రాష్ట్రం మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. గత ఆరు నెలలుగా వైసిపి ప్రభుత్వ అవినీతిపై అనేక లెక్కలు బయటకు తీశామని, మొత్తం ఇప్పుడు రాష్ట్రం అప్పు రూ.12 లక్షల కోట్లకు చేరిందన్నారు. సమావేశంలో బ్యాంక్ చైర్మన్ డిఎల్ కాంతారావు పాల్గొన్నారు.



## 'మున్సిపాలిటీలో అభివృద్ధి కుంటుపడింది'

ప్రజాశక్తి -పొన్నూరు రూరల్

స్థానిక 16వ వార్డులో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆదివారం తెలుగుదేశం-జనసేన-బిజెపి పార్టీల ఉమ్మడి అభ్యర్థి ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పర్యటించారు .వార్డులోని సమస్యలను నరేంద్ర కుమార్ కు స్థానికులు వివరించారు. నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం వచ్చాక మున్సిపాలిటీ అభివృద్ధి కుంటు పడిందని , మౌలిక సదుపాయాలు తుంగలో తొక్కారన్నారు. మంచి నీటి సౌకర్యం లేదని, మున్సిపాలిటీ పంపుల మర మ్మత్తులు చేయలేదన్నారు. తాము అధికాంలోకి వస్తే పట్టణానికి శాశ్వతంగా మంచినీటి సమస్య లేకుండా చేస్తానని చెప్పారు.హామీ ఇచ్చారు. అంతకు ముందు శ్రీ నాగేంద్ర స్వామి ఆలయాన్ని నరేంద్ర సందర్శిచారు.

# ఇంధన భారం, కాలుష్యం లేకుండా ఇ-వాహనాలు

## ఇజిగో ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాల బ్రోచర్ ఆవిష్కరణలో కంపెనీ ప్రతినిధులు, డీలర్లు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పర్యావరణ పరిరక్షణతో పాటు పెరుగుతున్న పెట్రోల్ డీజిల్ ధరలతో పోటీ పడలేని సామాన్య మధ్యతరగతి ప్రజలు ఇ-వాహనాలపై మొగ్గుచూపుతున్నారని నరసరావుపేట మణికంఠ ట్రేడర్స్ (ఇజిగో షోరూమ్) అధినేతలి ఎం.శ్రీనివాసరెడ్డి, ఎం.సాంబశివరావు అన్నారు, ఆదివారం పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట పట్టణంలోని వినుకొండ రోడ్డులో జూపల్లి స్ప్రెసెస్ హోటల్‌లో కంపెనీ నూతనంగా రూపొందించిన వాహనాల వివరాలతో ఏర్పాటు చేసిన బ్రోచర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మణికంఠ ట్రేడర్స్ అధినేతలు శ్రీనివాసరెడ్డి, సాంబశివరావు మాట్లాడుతూ సత్తెనపల్లి రోడ్డులో ఇటీవల స్థాపించిన మణికంఠ ట్రేడర్స్‌లో ఇజీగో ద్విచక్ర వాహనాల విక్రయాలు జరుగుతున్నాయన్నారు. వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడేలా ఇజీగో ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలను రూపొందించారని పేర్కొన్నారు. దీనికి సంబంధించి వచ్చేనెల 7న జూపల్లి స్ప్రెసెస్ హోటల్‌లో 'ఎలక్ట్రికల్ వెహికల్స్ డిజైన్ అండ్ అసెంబ్లిక్' అంశంపై వర్క్‌షాపు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల భారం లేకుండా, పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రికల్ వాహనాలే ప్రత్యామ్నాయమన్నారు. మధ్య తరగతి ప్రజలు, రైతులు, కార్మికులు పెరుగుతున్న ఇంధన ధరలతో ఎదుర్కొంటున్న సవాళ్లను ఎలక్ట్రికల్ వాహనాల వినియోగం ద్వారా ఎదుర్కోవాలని, సవాళ్ళను అవకాశాలను మార్చుకోవాలని సూచించారు. బ్రోచర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కంపెనీ డీలర్లు మల్లికార్జునరావు, ఎ.రాజేశ్వరరావు పాల్గొన్నారు.



బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న కంపెనీ ప్రతినిధులు, డీలర్లు



## శ్రీవిజయ దుర్గ సెల్‌కేర్‌ను ప్రారంభించిన పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట


స్థానిక చౌత్రా సెంటర్ దాసరి శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన శ్రీ విజయదుర్గా సెల్‌కేర్‌ను మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ఆదివారం ప్రారంభించారు. కష్టమర్ల ఆదరాభిమానాలు పొంది షోరూం దినదినాభివృద్ధి చెందాలని, మరెన్నో బ్రాంచీలుగా విస్తరించాలని పుల్లారావు ఆకాంక్షించారు.

## ఆదర్శ పాఠశాలలో ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - కారంపూడి

మండల కేంద్రమైన కారంపూడిలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఇసి, సిఈసి గ్రూపుల్లో చేరుటకు విద్యార్థుల నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ నయోమి తెలిపారు. ఈనెల 28వ తేదీ నుండి మే 22వ తేదీ వరకూ దరఖాస్తుకు అవకాశం ఉందని, సంబంధిత జిల్లాలో ప్రభుత్వ, లేదా ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులు అర్హులని పేర్కొన్నారు. ఓసీ, బీసీలకు రూ.200, ఎస్సీ, ఎస్టీలకు రూ.150 ఫీజు ఉంటుందని, పదో తరగతిలో మార్కులు, రిజర్వేషన్ ఆధారంగా సీట్ల కేటాయింపు ఉంటుందని తెలిపారు.



## వైసిపిని వీడి కాంగ్రెస్‌లో చేరిక

ప్రజాశక్తి - వినుకొండ

కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్‌బాష ఆధ్వర్యంలో పలువురు వైసిపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి నియోజకవర్గం ఇన్‌ఛార్జి అట్లూరి విజయ్ కుమార్ ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరికపూడిసెల ప్రాజెక్టు విషయంలో అనేక ప్రభుత్వాలు పల్నాడు ప్రాంత ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని, నాడు ప్రాజెక్టు నిర్మాణానికి కృషి చేసింది కాంగ్రెస్ సిఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. ఆ ప్రాజెక్టు పూర్తి కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాలుగు మండలాల్లోని పాదయాత్ర చేసి సీఎం కార్యాలయం ముట్టడి కార్యాచరణ చేస్తామన్నారు. అధికార పార్టీ అవినీతిని ఎండగట్టడంలో ప్రతిపక్షం విఫలమైందని, బిజెపితో టిడిపి నేరుగా, వైసిపి పరోక్షంగా మిలాఖత్ అయ్యాయని విమర్శించారు. కార్యక్రమంలో నాయకులు ఎన్.శ్రీనివాస్, షేక్ బాజీ, షేక్ కాలేశా, సుధాకర్‌రెడ్డి, అజయ్‌ప్రకాష్, షేక్ సుభాని పాల్గొన్నారు.

# భగత్‌సింగ్‌కు కొవ్వొత్తులు వెలిగించి నివాళి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

భారతదేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యాల కోసం, ఒక మనిషి ఇంకొక మనిషిని దోచుకోని, అసమానతల్లేని సమాజం కోసం తమ ప్రాణాలనే తృణప్రాయంగా అర్పించిన వీరుల ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని చైతన్య గ్యాస్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు కంబాల ఏడుకొండలు అన్నారు. దేశం కోసం ఉరితాడును ముద్దాడిన విప్లవ కెరటం భగత్‌సింగ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలోని హెచ్.పి గ్యాస్ కార్యాలయం ఎదుట ఆదివారం భగత్‌సింగ్ వర్థంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి, కొవ్వొత్తులు వెలిగించి నివాళులర్పించారు. కెఎన్‌పిఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కృష్ణ మాట్లాడుతూ దేశానికి బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం వచ్చినా ప్రజలకు, కార్మికులకు, రైతుల జీవితాల్లో పెద్దగా మార్పులేదన్నారు. హక్కులను కాలరాస్తూ, కుల, మతాల



పేరుతో ప్రజల మధ్య ఘర్షణలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. దేశ సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని మండిపడ్డారు. భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ కలలుగన్న సమాజం రావాలంటే దోపిడీ ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు దాసరి శ్రీనివాసరావు, కార్యదర్శి వెంకి, నాయకులు కె.వి.రెడ్డి, సూర్యనారాయణ, బుజ్జబ్బాయి, శివన్నారాయణ, బంగారుబాబు, చందు, అంజిరెడ్డి పాల్గొన్నారు.

## భార్యకు నరకం చూపిన కానిస్టేబుల్‌ను కఠినంగా శిక్షించాలని : ఐద్వా

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎవరికైనా అన్యాయం జరిగితే పోలీసులను ఆశ్రయిస్తారని, అలాంటి పోలీసులే వేధింపులకు పాల్పడితే ఇంకెవరిని ఆశ్రయించాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కార్యదర్శి పి.భారతి ప్రశ్నించారు. అనకాపల్లిలో ఘటనపై ఆమె స్పందిస్తూ భార్య జుట్టు, కనుబొమ్మలు కత్తిరించి ఆమెకు నరకం చూపించిన కానిస్టేబుల్ భవానీ శంకర్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసు అయ్యుండి వరకట్నం కోసం వేధించడం, మానసికంగా, శారీరకంగా క్షోభకు గురిచేయడం సిగ్గు చేటన్నారు. రాష్ట్రంలో మహిళలపై రోజురోజుకూ దాడులు పెరుగుతున్నాయని, వాటిని నివారించాల్సిన ప్రభుత్వం విఫలమైందని అన్నారు. వీటిపై ఇప్పటికైనా పటిష్ట చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాజకీయ పోస్టులు పెట్టిన వాలంటీర్ తొలగింపు

ప్రజాశక్తి - కారంపూడి

కారంపూడి సచివాలయం-2 క్లస్టర్‌లో పనిచేస్తున్న వాలంటీర్ షేక్ మౌజున్‌బిని విధుల నుండి తొలగించినట్లు ఎంపిడిఒ శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఎన్నికల నియమావళిని ఉల్లంగిస్తు వాట్సాప్ గ్రూపుల్లో రాజకీయ పార్టీలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు షేర్ చేయడం వల్ల చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

# పలు గ్రామాల్లో ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల ప్రచారం

## గేలుపే లక్ష్యంగా పని చేయాలని టిడిపి శ్రేణులకు శ్రీకృష్ణదేవరాయలు, అరవిందబాబు పిలుపు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా



నరసరావుపేట నియోజకవర్గం రొంపిచర్ల మండలంలోని అలవాల, కొనకంచివారిపాలెం, గోగులపాడు గ్రామాల్లో టిడిపి ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. శ్రేణులతో సమావేశమయ్యారు. ఆయా గ్రామాల్లో టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ, సూపర్ సిక్స్ పథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీకష్ణ దేవరాయలు, అరవిందబాబు మాట్లాడుతూ ఎంపీ సీటుతోపాటు పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో టిడిపి గెలుపు ఖాయమన్నారు. గెలుపే లక్ష్యంగా సమన్వయతో పని చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో అనుసరించా ల్సిన అంశాలు, ఎన్నికలకు సిద్ధం చేయాల్సిన ప్రణాళికలపై శ్రేణులతో చర్చించారు. కార్యక్రమంలో నాయకులు జి.కోటేశ్వరరావు, పి.జగ్గయ్య, పి.నాగిరెడ్డి పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందులో అరవిందబాబు

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణంలోని 3వ వార్డులో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు చదలవాడ అరవిందబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముస్లిమ్ సోదరులకు ఆయనే భోజనాలు వడ్డించారు. రంజాన్ కుల, మతాలకు అతీతంగా ప్రజల మధ్య ఐక్యతకు చిహ్నమన్నారు. ఇఫ్తార్ విందులు ప్రజల మధ్య సోదరా భావాన్ని పెంపొందిస్తుందన్నారు.



## అడిగొప్పుల తిరునాళ్లకు పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి -దుర్గి

మండలంలోని అడిగొప్పుల ఆదివారం జరిగిన ప్రసిద్ధిగాంచిన శ్రీ నిదానంపాటి అమ్మవారి దేవాలయం తిరునాళ్లకు భారీగా సందర్శకులు తరలివచ్చారు. శనివారం రాత్రి నుంచి వచ్చిన సందర్శకులకు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ పి.సైదమ్మ బాయ్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. పల్లకి సేవ అనంతరం అమ్మవారి సేవా సంఘం ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. దుర్గి వాసవి యూత్ ఆధ్వర్యంలో ఉప్మా, మజ్జిగ పంపిణీ చేయగా ఓబులేసున పల్లె యాదవ యూత్ ఆధ్వర్యంలో పులిహార పంపిణీ చేశారు. పలు సేవా సంస్థలు మజ్జిగ, తాగునీరు అందజేశాయి. ఆలయాన్ని పల్నాడు జిల్లా జెసి శ్యాం ప్రసాద్ సందర్శించారు. ట్రాఫిక్ ఇబ్బందుల్లేకుండా కారంపూడి సిఐ చినమల్లయ్య ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



# డ్రగ్స్ కేసులో వేళ్లన్నీ వైసిపి వైపే : పుల్లారావు

ప్రజాశక్తి - చిలకలూరిపేట



విశాఖ పోర్టులో పట్టుబడిన భారీ డ్రగ్ కంటైనర్ విషయంలో వేళ్లన్నీ వైసిపి పెద్దల వైపే చూపుతున్నాయని, ఎన్నికల సమయంలో రూ.50 వేల కోట్ల విలువైన మత్తు పదార్థాలను ఇంత బాహాటంగా తరలిస్తున్నారంటే ఎవర్ని చూసుకుని వారికీ ధైర్యమని మాజీ మంత్రి పత్తిపాటి పుల్లారావు ప్రశ్నించారు. పట్టణంలోని తన నివాసంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్రాన్ని గంజాయి, డ్రగ్స్‌కు రాజధానిగా జగన్ చేశారని విమర్శించారు. సంధ్య ఆక్వా ఎమ్‌డి కూనం వీరభద్రరారావు, సీఈవో కూనం కోటయ్య కుటుంబం తొలి నుండీ వైసిపికి అత్యంత సన్నిహితులని, కరోనా సమయంలో ముఖ్యమంత్రి సహాయనిధికి రూ.50 లక్షలు విరాళాలివ్వడం, విజయసాయిరెడ్డితో ఫొటోలు దిగి సామాజిక మాధ్యమాల్లో పెట్టుకోవడం నిజం కాదా అని ప్రశ్నించారు. ఇంటర్‌పోల్ ఇచ్చిన సమాచారం ఆధారంగా విశాఖ పోర్టులో సిబిఐ సోదాలు చేయగా అక్కడికి జగన్ యంత్రాంగం వెళ్లి అడ్డుకోవాలని సూచిందని, మార్చి 16నే కంటైనర్ వస్తే మార్చి 20 వరకు సిబిఐ అధికారుల్ని నిలువరించింది ఎవరో చెప్పాలని డిమాండ్ చేశారు.

# మతతత్వాన్ని రెచ్చగొడుతున్న బిజెపి

**దేశ పునాదులు లౌకికతత్వం మీద ఆధారపడి ఉన్నాయి : ఆవాజ్ రాష్ట్ర నాయకులు చిష్టి**

ప్రజాశక్తి దుగ్గిరాల

దేశ పునాదులు లౌకిక తత్వం మీద ఆధారపడి ఉన్నాయని లౌకిక తత్వంతో అందరినీ కలుపుకొని పోవాలని లేకుంటే ఆర్ఎస్ఎస్ లక్ష్యం నెరవేరుతుందని ఆవాజ్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చిష్టి అన్నారు. మండల కేంద్రం దుగ్గిరాల ముర్తుజా నగర్ షాదీఖానాలో బిజెపి తీసుకొచ్చిన పౌరసత్వ సవరణ చట్టం (సిఏఏ)కు వ్యతిరేకిస్తూ ఆదివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిష్టి మాట్లాడుతూ దేశంలో 80 శాతం వరకు ఉన్న హిందువులు ముస్లింలకు వ్యతిరేకం కాదన్నారు. ఢిల్లీ అల్లర్లలో ముస్లింలకు హిందువులు రక్షణ కల్పించారని ఒక శాతం ఉన్న ఆర్ఎస్ఎస్ వారే ముస్లింలకు వ్యతిరేకం అన్నారు. 10 సంవత్సరాల నుండి అధికారంలో ఉన్న బిజెపి అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైనదని ఎన్నికల ముందు ప్రజల దృష్టి మళ్లించేందుకు సిఏఏను ముందుకు తీసుకొచ్చిందన్నారు. కులాన్ని అడ్డంగా పెట్టుకుని బిజెపి అధికారంలో కొనసాగుతుందని విమర్శించారు. మానవత్వాన్ని పక్కనపెట్టి మతతత్వాన్ని ప్రోత్సహిస్తుందని ఎద్దేవా చేశారు. దేశం ప్రమాదంలో ఉందని ప్రజలకు అండగా ఉండే వారికి ఓటు వేయాలన్నారు. గెలుపు ఓటములు ముఖ్యం కాదని బలమైనగా శక్తిగా ఎదగాలన్నారు వామ్మపక్షలు లౌకిక పార్టీలను ప్రతిష్ట పరచుకోవాల్సిన అవసరం వచ్చిందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న అధికార పక్షం ప్రతిపక్షం రెండు పార్టీలు బిజెపికి తొత్తులుగా మారాయి అన్నారు. సిఐటియు జిల్లా నాయకుడు మహమ్మద్ సలీం మాట్లాడుతూ బిజెపి రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం చేస్తుందని విమర్శించారు. ఒక ముస్లింలే కాదు అన్ని జాతుల వారిని హింసిస్తుందని అన్నారు. దేశంలో నిరుద్యోగం పెరిగిపోయిందని, ధరలు పెరిగిపోయాయని అనేక సమస్యలు ఉన్నప్పటికీ ప్రజల మధ్య విభేదాలు పెట్టడం అజెండాగా పెట్టుకుందన్నారు. ఏ రాష్ట్రంలో ఎన్నికలు వస్తే అక్కడ ఒక సమస్యను లేవనెత్తి లాభం పొందే ప్రయత్నం చేస్తుందన్నారు. లౌకిక పార్టీలకు ఓటు వేస్తే గుర్తింపు వస్తుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు జెట్టి బాలరాజు, వై బ్రహ్మేశ్వర రావు, సిహెచ్ పోతురాజు, బి అమ్మిరెడ్డి, అలీనగర్ మసీద్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ఉస్మాన్ ముర్తుజా నగర్ కమిటీ అధ్యక్షులు షేక్ కరీముల్లా స్థానికులు షేక్ సుభాని మహమ్మద్ సాదిక్ షేక్ బాషా షేక్ ముర్తుజా షేక్ మీరావలి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న చిష్టి



## బిజెపిని ఓడిస్తేనే ప్రజాస్వామ్యానికి మనుగడ

**ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్**

ప్రజాశక్తి-గుంటూరు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన ఉత్తర భారత దేశపార్టీ బిజెపిని, ఆ పార్టీకి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు ఇస్తున్న పార్టీలను రానున్న ఎన్నికల్లో ఓడించాలని ప్రత్యేక హోదా, విభజన హామీల సాధన సమితి అధ్యక్షులు చలసాని శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఆదివారం కొత్తపేట మల్లయ్యలింగం భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ఇవే చివరి ఎన్నికలు అని, మళ్లీ బిజెపి గెలిస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉనికి ఉండదన్నారు.ప్రశ్నించే గొంతులను మరింత అణచివేస్తుందని, నియంతృత్వం పెరిగిపోతుందన్నారు. ఇప్పటికే రాజ్యాంగ వ్యవస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష నాయకుల్ని, ప్రశ్నించే వారిని జైళ్లపాలు చేస్తుందన్నారు. మోడీ అత్యంత నియంతాల వ్యవహరిస్తున్నాడన్నారు. బిజెపి గ్రాఫ్ రోజురోజుకూ తగ్గిపోతున్న నేపథ్యంలో ఈ ఎన్నికల్లో మోడీ టిడిపితో పొత్తు పెట్టుకున్నాడని అన్నారు. బిజెపితో పోత్తును 95 శాతం టిడిపి నాయకులే అంగీకరించట్లేదన్నారు. రాష్ట్రంలో సహజ వనరులన్నింటినీ అంబానీ, అదానికి దోచిపెడుతున్నారని, రాష్ట్రానికి ఇచ్చిన హామీలు ఒక్కటి కూడా అమలు చేయలేదన్నారు. ఇంత ద్రోహం చేసిన బిజెపికి రాష్ట్రంలోని వైసిసి, టిడిపి, జనసేన సాగిలపడుతూ రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టుపెడుతున్నాయని విమర్శించారు. గతంలో బిజెపిని రకరకాలుగా విమర్శించిన చంద్రబాబు తనను జైలుపాలు చేస్తారనే భయంతో బిజెపితో పొత్తు పెట్టుకున్నారని అన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ఇండియా ఫోరం అధికారంలోకి వస్తే కాంగ్రెస్ ఏపీకీ ప్రత్యేక హోదా ఇస్తుందని అన్నారు. సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, సాధన సమితి జిల్లా అధ్యక్షులు పి.వి.మల్లిఖార్జునరావు, ఆప్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవాకుమార్, సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు టి.నరసింహారావు, నగర అధ్యక్షులు కోటా మాల్యాద్రి, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ సోషల్ మీడియా ప్రతినిధుల సమావేశంలో అభివాదం

## ఎన్‌డిఎ కూటమి, వైసిపి ప్రజల్ని మోసం చేస్తున్నాయి : కాంగ్రెస్

ప్రజాశక్తి మంగళగిరి

ఎన్‌డిఎ కూటమి, వైసిపి ప్రజాల్ని మోసం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. మంగళగిరి రాయల్ దావత్ హోటల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ కోస్తా జిల్లాల సోషల్ మీడియా ప్రతినిధుల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి విజయవాడ సోషల్ మీడియా కోస్తా జిల్లాల అధ్యక్షులు బాలు తిమోతి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా మంగళగిరి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ హాజరయ్యారు. సమావేశాన్ని ఉద్దేశించి కంతేటి మాట్లాడారు. రాష్ట్రంలో మేలో సార్వత్రిక ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో సోషల్ మీడియా ప్రతినిధులు చురుగ్గా ఉండి, కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. టీడీపీ, వైఎస్ఆర్సిపీ, బీజేపీ, జనసేన పార్టీలు ప్రజలకు మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నాయన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హెూదా, రాజధాని నిర్మాణం, దేశ ఐక్యత, సర్వమత సమ్మేళనం ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యపడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ఐదు సంవత్సరాలు ప్రజలకు చేసిన మోసాలను సోషల్ మీడియా ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పులి సువర్ణ రాజు, గోలి సాంబశివరావు, కంతేటి తేజ, చిక్కయ్య, పెదకాకాని కాంగ్రెస్ పార్టీ నాయకులు యల్లమందరావు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థుల ఆత్మీయ సమావేశాలు - ప్రచారంలో కుటుంబ సభ్యులు

ప్రజాశక్తి-తెనాలి

సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రధాన పార్టీల ప్రచారం రోజురోజుకూ ఊపందుకుంటోంది. ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రధాన పార్టీల అభ్యర్థులు సామాజిక సమీకరణాల వారీగా ఆత్మీయ సమావేశాల్లో నిమగ్నమైతే, వారి తరపున కుటుంబ సభ్యులు ఓటర్లను ప్రసన్నం చేసు కుంటున్నారు. తెనాలి నియోజకవర్గంలో పోటీపోటీగా సాగుతున్న ఎన్నికల ప్రచారంలో పార్టీ అంతర్గత నిర్ణయం మేరకు వైసిపి అభ్యర్థి దాదాపుగా వారం నుంచి ప్రత్యక్షంగా పాల్గొనటం లేదు. అయితే టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి మాత్రం ప్రచార పర్వాన్ని కొనసాగిస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు మే 13న అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఎన్నికల కమిషన్ షెడ్యూలు ప్రకటనకు ముందే వైసిపి సిట్టింగ్ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్, టిడిపి జనసేన, బిజెపి కూటమి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ ఎన్నికల ప్రచారంలో ఉన్నారు. అయితే తాజాగా వైసిపి అభ్యర్థి శివకుమార్ మాత్రం వివిధ సామాజిక వర్గాలతో రహస్య సమావేశాలకు పరిమితమైనట్లు తెలుస్తోంది. అయితే ఆయన తరపున భార్య పుష్ప, ఆయన కుమారులు ఇరువురూ ప్రచారంలో ఉన్నారు. వార్డుల వారీగా ప్రజలను కలుస్తున్నారు. ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. వైసిపి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. అలాగే టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థి నాదెండ్ల మనోహర్ గ్రామాల వారీగా ఆత్మీయ సమావేశాల్లో పాల్గొంటున్నారు. గతంలో పదేళ్ళ పాటు శాసనసభ్యులుగా పనిచేసిన ఆయన ఆ సమయంలో చేసిన అభివృద్ధిని వివరిస్తూ, మరింత అభివృద్ధికి కూటమి తరపున తనను గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరుతున్నారు. మనోహర్ ఆత్మీయ సమావేశాల్లో ఉంటే ఆయన తరపున ఆయన సతీమణి డాక్టర్ మనోహరం ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. వాస్తవానికి గతంలో నామినేషన్ల ఘట్టం ముగిసి, ప్రచారం ముమ్మరమైన నేపథ్యంలో అభ్యర్థుల కుటుంబ సభ్యులు కూడా ఎన్నికల ప్రచారంలో పాల్గొనేవారు. అయితే ఈ దఫా ఎన్నికల్లో అందుకు భిన్నంగా ముందు నుంచే అభ్యర్థుల తరపున వారి కుటుంబ సభ్యులు ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఇదిలా ఉంటే వైసిపి తరపున మున్సిపల్ చైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక, మహిళా కార్యకర్తలతో కలిసి శివకుమార్ గెలుపును కాంక్షిస్తూ ప్రచారం నిర్వహిస్తుంటే, మరోవైపు మనోహర్ గెలుపును కాంక్షిస్తూ టిడిపి మాజీ జెడ్పీటిసి జయలక్ష్మి, జనసేన, టిడిపి మహిళా నాయకులతో కలిసి డాక్టర్ మనోహరం ప్రచారం చేస్తున్నారు. ఏది ఏమైనా నియోజకవర్గంలో క్రమంగా ఎన్నికల వేడి రాజుకుంటోంది. .



వైసిపి ప్రచారంలో శివకుమార్ సతీమణి పుష్ప



కూటమి ప్రచారంలో మనోహర్ సతీమణి మనోహరం

## ఇండియా ఫోరం అభ్యర్థులకు గెలిపించండి

**ప్రజాశక్తి-తాడేపల్లి :** రానున్న ఎన్నికల్లో ఇండియా ఫోరం అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు కోరారు. సిపిఎం, సిపిఐ, కాంగ్రెస్, ఆమ్ఆద్మీ తదితర పార్టీలతో ఏర్పడిన ఇండియా ఫోరం అభ్యర్థులకు మంచి స్పందన వస్తుందని చెప్పారు. ఆదివారం తాడేపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు దర్శనపు సామ్యేల్‌ను ఆయన కలిసి మాట్లాడారు. మంగళగిరి అసెంబ్లీ, గుంటూరు పార్లమెంట్ అభ్యర్థులుగా ఇండియా ఫోరమ్ నుంచి ఎవరు పోటీ చేసినా సంపూర్ణ మద్దతు తెలియజేసి గెలిపించుకుంటామని ఇరు పార్టీలు ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో బిట్రా రామారావు, నరేష్, ఫ్రాన్సిస్, విక్టర్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటింటా ప్రచారం**

మంగళగిరి అసెంబ్లీ, గుంటూరు పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తున్న ఇండియా ఫోరమ్ అభ్యర్థులను గెలిపించాలని సిపిఎం ఇంటింటి ప్రచారం నిర్వహించింది. సీతానగరం, బోసుబొమ్మ సెంటర్, మున్సిపల్ ఆఫీసు సెంటర్ ప్రాంతాల్లోను ఓటర్లను స్వయంగా కలిసి వారి అభిప్రాయాలను తెలుసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.సూర్యారావు, బిట్రా రామారావు, కె.మేరి, కె.బాబూరావు, గంజి శ్రీనివాసరావు, వి.సామ్యేలు తదితరులు పాల్గొన్నారు.

## రంగు మార్చని రైతు భరోసా కేంద్రం

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎం టి ఎం సీ పరిధిలోని కుంచనపల్లి లో వివిధ పార్టీల జండా దిమ్మెలకు తెలుపు రంగుతో ముసుగు వేసిన మున్సిపల్ అధికారులు గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి మాత్రం రంగు వేయటం మర్చిపోయారు. ప్రస్తుతం అధికార పార్టీ అయినా వైఎస్ఆర్సిపి రంగులైన ఆకుపచ్చ, నీలం రంగుతోనే రైతు భరోసా కేంద్రం ఇప్పటికీ దర్శనమిస్తుంది. ఎన్నికల కోడ్ నిబంధనల దృష్ట్యా గత ఆరు రోజులుగా వీధుల్లో అన్ని పార్టీల జండాలను, తోరణాలను, రోడ్లపై వేసిన బెంచీలను సైతం తెలుపు రంగు పూసిన అధికారులు గ్రామంలోని రైతు భరోసా కేంద్రానికి మాత్రం ఎన్నికల కోడ్ వర్తించదు అన్నట్లు వదిలేశారని గ్రామస్తులంటున్నారు.

## నిజాయితీ, అంకిత భావంతో మెలగాలి

ప్రజాశక్తి-గుంటూరు

ఫార్మసీ వత్తి పట్ల విద్యార్థులు నిజాయితీగా, అంకిత భావంతో మెలగాలని లైలా గ్రూప్ కంపెనీల సీఎండీ గోకరాజు గంగరాజు అన్నారు. వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో ఎబివిపి, విజ్ఞాన్స్ ఫార్మసీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ' రీసెంట్ ట్రెండ్స్ ఇన్ ఫార్మాస్యూటికల్ అండ్ అప్లైడ్ సైన్సెస్ ఫర్ గ్లోబల్ డెవలప్‌మెంట్' అనే అంశంపై రెండ్రోజుల సదస్సు ఆదివారం ముగిసింది. ఈ సందర్భంగా గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుంచి తగినంత జ్ఞానం, నైపుణ్యాలను పొంది భారతీయ జనాభాకు ప్రయోజనం చేకూర్చేలా చూడాలని విద్యార్థులకు సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన మౌఖిక, పోస్టర్ ప్రదర్శనలు, క్విజ్ పోటీలు, ఇంటరాక్టివ్ టెక్నాలజీ ప్రదర్శనలు, ఆవిష్కరణ ప్రదర్శనల కోసం వివిధ ఫార్మసీ సంస్థల నుండి 600 మందికి పైగా విద్యార్థులు పోటీలలో పాల్గొన్నారు. విజేతలకు ప్రశంసా పత్రాలతో పాటు బహుమతులు అందజేశారు.

## జనసేన నాయకులకు కార్మికుల వినతి

**ప్రజాశక్తి-తాడేపల్లి :** కోర్టు ఆదేశాలిచ్చినా ఎసిసి సిమెంటు ఫాక్యరీ యాజమాన్యం తమ సమస్యలు పరిష్కరించడంలేదని, కోర్టు ఉత్తర్వులు భేఖాతరు చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్న వారితో మాట్లాడి తమకు న్యాయం చేయాలని సిమెంటు ఫ్యాక్టరీ బాధితులు ఆదివారం జనసేన ఇన్‌ఛార్జి చిల్లపల్లి శ్రీనివాసరావును కలిసి వినతిపత్రం అందజేశారు. బాధితుల తరపున తాము పోరాటానికి సిద్ధమని సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, ఎన్నికల అనంతరం కార్మికులకు న్యాయం చేయడానికి కృషి చేస్తామని చిల్లపల్లి తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు స్టీవెన్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కొవ్వొత్తుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నా టిడిపి పై చేస్తున్న దాడులను తెనాలి తెలుగుదేశం పార్టీ వర్గాలు ఖండించాయి. వైసిపి చేస్తున్న దౌర్జన్యాలను, వికృత చేష్టలకు వ్యతిరేకంగా స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం క్యాండిల్స్‌తో నిరసన తెలిపారు. మాజి మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆదేశాలతో నిర్వహించిన కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నాయకులు , కార్యకర్తలుపాల్గొన్నారు.



## సేంద్రీయ వ్యవసాయ సాగుపై అవగాహన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

రొంపిచర్ల మండలం నల్లగార్లపాడులో ఆదివారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగించారు. గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై అవగాహన కలిగించినట్లు బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు తెలిపారు. రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు, వాటిలో సంభవించే చీడపీడలు, ప్రస్తుతం ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పంటల కనీస మద్దతు ధర, సౌకర్యాలు తదితర వివరాలను వృత్తాకారం, రేఖాపటం, మొబిలిటీ మ్యాప్, సమస్యల చెట్టు, పంటల కేలండర్, గ్రామపటం, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్, జనాభా పిరమిడ్ రూపాలలో చిత్రించి రైతులకు వివరించారు. పంటల సాగులో వచ్చే చీడపీడలు నివారణకు, అధిక దిగు బడులు సాధించేందుకు సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించాలని అన్నారు. ఈ విధంగా పంటల సాగులో వివిధ భాగస్వామ్య గ్రామీణ అంచనా పద్ధతులలో వివరించారు.

## కంచేటి సాయిబాబు అక్రమ అరెస్టు తగదు: టిడిపి

ప్రజాశక్తి-బెల్లంకొండ

తప్పుడు కేసులు పెట్టి టిడిపి నేత లను వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ కూటమి అభ్యర్థి భాష్యం ప్రవీణ్ విమర్శించారు. నియోజకవర్గ టిడిపి నాయకులు కంచేటి సాయిబాబు అక్రమ అరెస్టును ఆయన ఖండించారు. ఎమ్మెల్యే నంబూరి శంకరావు అతని కుటుంబ సభ్యుల నుండి సాయికి ప్రాణ హాని ఉందని అన్నారు. అమరావతిలో వైసిపి కార్యాలయం దహనం కేసులో సాయిబాబును అక్రమ అరెస్టు చేశారని పలు మండలాల్లో నిరసన వ్యక్తం చేశారు. సాయిబాబును ఆదివారం ఉదయం ముంబై పోలీసులు అక్రమ అరెస్ట్ చేసి సహారా పోలీస్ స్టేషన్ కార్యాలయానికి తరలించారని అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఇటువంటి అక్రమ కేసులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు.



ఎన్నికైన వారికి నియామకపు పత్రాలు అందజేస్తున్న నాయకులు

## ఆర్యవైశ్యుల మనుగడకు కృషి చేయాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ఆర్య వైశ్యుల మనుగడకు సంఘ పటిష్టతకు మండల ఆర్య వైశ్య సంఘం కృషి చేయాలని ఆర్యవైశ్య సంఘం ఉమ్మడి గుంటూరు జిల్లా మాజీ అధ్యక్షులు పెరుమాళ్ళ లక్ష్మీ శివన్నారయణ, సూచించారు. సత్తెనపల్లి మండలం భృగుబండలోని సీతారామస్వామి దేవా లయ ప్రాంగణంలో మండల ఆర్య వైశ్య సం 2024-2026 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్ను కున్నారు. నూతన అధ్యక్షునిగా కాకరపర్తి రాజేష్ (భృగుబండ) ప్రధాన కార్యదర్శిగా భవిరిశెట్టి రవికుమార్ (రెంటపాళ్ల) లను ఎన్నుకున్నారు. జిల్లా నాయకులు కె.అప్పారావు, డి.శ్రీనివాసరావు, పి.నరసింహారావు,మండల మాజీ అధ్య క్షులు కె. ముత్యం జయరావు, కె.శ్రీనివాస పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు..







# క్షయ నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రజాశక్తి-క్రోసూరు

క్షయ వ్యాధి నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆరోగ్య విస్తరణ అధికారి శిఖా శాంసన్ అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా క్రోసూరులో ఆదివారం అవగాహనా ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీ పిహెచ్‌సి నుండి క్రోసూరు ప్రధాన రహదారి ద్వారా సాగింది. క్షయ వ్యాధి నివారణలో భాగంగా 'క్షయ వ్యాధిని అంతం చేద్దాం, క్షయ వ్యాధిని సమాజంలో తరిమేద్దాం, టిబి పోతుంది, దేశం గెలుస్తుంది' అనే నినాదాలు చేశారు. ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు బ్యాక్టీరియాను గాలిలో విడుదల చేసి నప్పుడు ఈ వ్యాధి వ్యాపిస్తుందన్నారు. క్షయ వ్యాధి ఎవరి కైనా రావొచ్చని, అయితే భయపడాల్సిన పని లేదని చెప్పారు. క్షయ వ్యాధిని త్వరితగతిన గుర్తించి సరైన చికిత్స పొందితే తక్కువ సమయంలో పూర్తిగా కోలుకునే అవకాశం ఉందని అన్నారు. రెండు వారాలకుపైగా దగ్గు, రాత్రిపూట జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం , కళ్లె పడటం ఈ వ్యాధి ముఖ్య లక్షణాలుగా చెప్పారు. క్షయ సోకిన వారికి ప్రాణభయం అక్కర్లేదని, చక్కగా మందులు వాడుతూ పౌష్టికాహారం తీసుకుంటే ఈ వ్యాధి నుంచి నివారణ పొందవచ్చని చెప్పారు. క్షయ వ్యాధి నివారణకు సిబి




నాట్, ఎక్స్‌రే ఇతర పరీక్షలు అందుబాటులో ఉన్నాయన్నారు.

సూపర్‌వైజర్ సౌజన్య మాట్లాడుతూ టిబి రోగులు అవసరమైన నిష్పత్తిలో అన్ని పోషకాలను కలిగి ఉండే పోషకాహార సమృద్ధిగా, సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు ఆహారంలో తృణ ధాన్యాలు, మొక్కజొన్న, బియ్యం, జొన్నలు, మినుములు మొదలైనవి ఉండాలని, గుడ్డు,చేప కూడా ఎక్కు వగా తీసుకోవాలని చెప్పారు. టిబి వ్యాధిగ్రస్తులకు ప్రతి నెలా రూ.500 బ్యాంకు ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైద్యాధికారి బాల అంకమ్మబాయి, స్టాఫ్ నర్స్ అంజమ్మ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో నిర్వహించిన టిబి దినోత్సవంలో సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు.వినుకొండ ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడారు. కార్యక్రమంలో హాస్పిటల్ సూపరింటెండెట్ ఎస్.కె అబ్దుల్ రజాక్, టిడి యూనిట్ ఎంఒటిసి డాక్టర్ సౌమ్య టిబి యూనిట్ సూపర్‌వైజర్లు ఎస్‌కె సుభాని, ఎంపి ఎల్‌ఎస్ రాజేశ్వరరావు, బిపి యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిలకలూరి పేట టిబి యూనిట్ ఆధ్వర్యంలో స్థానిక రజక కాలనీలోని ప్రైమరీ హెల్త్ సెంటర్ నుండి ఎఎన్ఎంలు, ఆశ వర్కర్లు, హాస్పి టల్ సిబ్బందితో పట్టణంలో ర్యాలీ నిర్వ హించారు. అనంతరం రజక కాలనీలోని పిహెచ్‌సిలో రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ముఖ్యఅతిథి డాక్టర్ నాగలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్‌లో టిబి పరీక్షలు చేసి, మందులు ఉచితంగా ఇస్తా రని తెలిపారు. డాక్టర్ సలహా మేరకు ఆహార నియమ నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎ.లావణ్య, వంశీకృష్ణ, నాసరయ్య, హెచ్. రాజేశ్వరి పాల్గొన్నారు.

# డ్రగ్స్ అక్రమ రవాణాపై అధికార, ప్రతిపక్ష పార్టీలను నిలదీయండి

## గుంటూరు, పల్నాడు జిల్లాల పౌర హక్కుల సంఘం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

డ్రగ్స్ అక్రమ రవాణాపై అధికార ప్రతిపక్ష పార్టీలను నిలదీయాలని దానిపై విచారణ జరిపి అందుకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని పౌర హక్కుల సంఘం గుంటూరు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు వంకాయలపాటి ప్రభాకర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. 25 వేల కిలోల డ్రగ్స్ దిగుమతి కావడంపై అధికార ప్రతిపక్ష పార్టీలు ఒకరిపై ఒకరు పరస్పరం చేసుకుంటున్న విమర్శలపై విమర్శించారు. అందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని ఎవరూ మాట్లాడటం లేదని అన్నారు. ఈ నేపథ్యంలో అధికార,ప్రతిపక్ష పార్టీలను ప్రజానీకమంతా నిలదీ యాలని సూచించారు. భారతదేశంలో అధికంగా పేదరికం, నిరుద్యోగం, నిరాశ, నిస్పృహలతో యువతరం కార్పొరేట్ జీవన శైలికి అలవాటు పడుతున్న తరుణంలో వారిని మార్కెట్ చేసుకోవడం కోసం బడా రాజకీయ నేతలు డ్రగ్స్ మాఫియాలు కలిసి నడుపుతున్న ఈ దుర్మార్గపు నాటకంలో యువతరం సమిధులవుతున్నారని అన్నారు. కుటుంబాలకు, సమాజానికి పనికిరాని యువతరాన్ని తయారు చేస్తున్న పాలక పార్టీలను ప్రజానీకమంతా నిలదీయాలని పేర్కొన్నారు.

### సిబిఐ నిష్పక్షపా తంగా విచారణ చేయాలి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఆంధ్ర రాష్ట్రాన్ని డ్రగ్స్‌తో తీర్చిదిద్దిన ఘనత సిఎం జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయుడు వాసు విమర్శించారు. స్థానిక పండరీపురంలోని ఆయన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ డ్రగ్ కం టైనర్ దొరకడంతో ఆంధ్రరాష్ట్రంలో మత్తు మందులు ఏ విధంగా వాడుతున్నారో అర్థమవుతోం దన్నారు. రాష్ట్రంలో పలు చోట్ల పోలీసుల చేసిన తనిఖీల్లో గంజాయి విచ్చలవిడిగా స్వాధీనం చేసుకున్న సంఘటనలు కోకొల్లలుగా ఉన్నట్లు చెప్పారు. యువత మాదక ద్ర వ్యాలకు అలవాటు పడి వారి భవిష్యత్తుని అంధకారం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్ కంటైనర్ పట్టుబడిన ఘటనపై టిడిపి, వైసిపి నాయకులు పరస్పరం చేసుకుంటున్న విమర్శల గురించి ప్రస్తావించారు. సిబిఐ దర్యాప్తు ముమ్మరం చేయాలని,రాజకీయాలకు తావు లేకుండా, నిష్పక్షపాతంగా వ్యవహరించి కఠిన శిక్షలు విధించేలా చర్యకు తీసుకోవాలని కోరారు.

# ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రం నరస రావు పేట పట్టణంతో పాటు నరసరావుపేట, రొంపిచర్ల మండలాల పరిధిలో మట్టల



ఆదివారం పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా జరుపుకున్నారు.నియోజకవర్గంలో చర్చిలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.



ప్రజాశక్తి-వినుకొండ

స్థానిక ఇమ్మానుయేల్ తెలుగు బాప్టిస్ట్ చర్చి, సండే స్కూల్ పిల్లలచే సంఘ కాపరి రెవరెండ్ పత్రా ఫిలిప్ , సంఘ అధ్యక్షులు సురభి జోసెఫ్ కుమార్, సంఘ సెక్రటరీ బేతం గాబ్రియల్ మోజస్, సంఘ సభ్యుల ఆధ్వర్యంలో యూత్ సభ్యులు పట్టణంలోని వీధులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. తత కార్యక్రమంలో బొల్లా బ్రహ్మనాయుడు, పాస్టర్ ఫిలిప్, సంఘ ట్రెజరర్ ఎన్.శ్యామ్ ప్రసాద్, సండే స్కూల్ సూపరింటెండెంట్ జి. మేరి రత్నం, సండే స్కూల్ టీచర్ ఉషా కిరణ్ పాల్గొన్నారు.



ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

చిన్నారులు ఈతమట్టలను వివిధ రకాల పూలతో అలంకరించి వాటిని చేత పట్టుకుని పట్టణంలో ప్రదర్శన నిర్వ హించారు. అనంతరం చర్చిలో ప్రార్ధనలు నిర్వహించారు. సత్తెనపల్లి మండలం లోని గ్రామాల్లో వేడుకలు జరుపుకున్నారు.



ప్రజాశక్తి - విజయపురిసౌత్

సాగర మాత ఆలయంలో నిర్వహించిన వేడుకలు నిర్వహించారు. ఈత మట్టలను వివిధ రకాల పూలతో అలంకరించి చర్చిలకు చేరుకున్నారు. ఆలయ విచా రణ గురువులు పి.జోసఫ్, బాల సాగర్ మాట్లాడారు. స్థానిక లూధరన్ చర్చి నుంచి చిన్నారులు ఈత మట్టలతో గ్రామంలోని వీధుల్లో తిరిగారు.

# మరమ్మతులకు మంగళం

ప్రజాశక్తి - దుగ్గిరాల

కష్ణ పశ్చిమ డెల్టా ఈ సంవత్సరం కనీస మరమ్మతుల కు కూడా నోచుకోలేదు. ఆధునీకరణ ఎప్పుడో ఆటకెక్కింది. మరమ్మతులు మరుగున పడ్డాయి. లక్షలాది ఎకరాలకు సాగునీరు, చెరువులకు తాగునీరు అందించే డెల్టా పాలకుల నిర్లక్ష్యానికి గురవుతుంది. ఈ సంవత్సరం వేసవి కాలంలో అత్యవసర మరమ్మతుల నిమిత్తం రూ. కోటి 50 లక్షలకు ప్రతిపాదనలు పంపించినట్లు ఒక అధికారి తెలిపారు. ఒక్క రూపాయి కూడా డెల్టా మరమ్మతుల కోసం కేటాయించని పరిస్థితి. ప్రస్తుతం ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమై ఉన్నది. డెల్టాను పట్టించుకునేవారు నిధులు కేటాయించే వారు కరు వయ్యారు. సాగునీరు అందించే పంట కాలువలే కాదు మురుగు కాలువలు (డ్రైన్ కెనాల్స్) కూడా అత్యవసర మరమ్మతులు చేపట్టవలసి ఉన్నది. గత ఖరీఫ్ లో కోతల సమయంలో మిచౌంగ్ తుపాను కారణంగా కురిసిన వర్షాలకు మురుగు కాలువలో నీరు పంట చేలోకి వచ్చాయి. దీనితో మురుగు కాలువల ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. మరో వైపు వేసవిలో తాగునీరు కూడా అందించలేని పరిస్థితి, పులిచింతల ప్రాజెక్టు వద్ద స్టోరేజ్ డెడ్‌లైన్‌కు దగ్గరగా ఉన్నది. డెడ్‌లైన్ 3.6 అడుగులు కాగా ప్రస్తుతం 4.1 అడుగు నీటిమట్టం ఉన్నది. ఈ ప్రాజెక్టుకు పైనున్న నాగార్జునసాగర్ శ్రీశైలం ప్రాజెక్టులది కూడా ఇదే పరిస్థితి. కృష్ణా నదికి వరదనీరు చేరకపోయినట్లయితే రాబోయే ఖరీఫ్ ప్రశ్నార్థకమే. అరేబియా మహా సముద్రంలో వాయుగుండాలు లేదా తుపాను వచ్చి మహారాష్ట్రలో విపరీతమైన వర్షాలు కురిస్తే తప్ప రిజర్వాయర్లు నిండే పరిస్థితి కనుచూపుమేర కనిపించడం లేదు. మరమ్మతులకు పూడికలకు నోచుకోని కాలువలు తుప్పు పట్టిన షట్టర్లు, లాకులు, అడ్డంకులు, మేట వేసిన పంట కాలువలు పంట కాలువలలో పెరిగిన కంప వలన డెల్టా చివరి భూములకు సక్రమంగా నీరు అందే పరిస్థితి కనిపించడం లేదు. కాలువల్లో నీరు ప్రవహించకపోతే భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లలో సైతం నీరు రాని పరిస్థితి. ప్రస్తుతం కృష్ణా నది ప్రక్కనున్న గ్రామాలలోని తాగునీటి పంపులలో సైతం భూగర్భ జలాలు అడుగంటి పోయాయి. డెల్టా చివరి భూములకు సక్రమంగా నీరు అందాలంటే అత్యవసరంగా కాలువలు మరమ్మతులు చేపట్టే వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రైతులు అభిప్రాయపడుతున్నారు.




దుగ్గిరాల మండలంలోమరమ్మతులకు నోచుకోని కాలువలు, పంట కాలువలు







## ఆత్మహత్య చేసుకున్న చేనేత కుటుంబాన్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి మంగళగిరి

అధికారులు, అధికార పార్టీ నాయకులు ఒంటిమిట్ల మండలం లో చేనేత కుటుంబానికి చెందిన భర్త , భార్య, కుమార్తె పై వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుని మృతి చెందారని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరావు ఆరోపించారు. ఆదివారం మంగళగిరి సిపిఐ, టిడిపి కార్యాలయంలో రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి జి ధనుంజయ రావు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన సుబ్బారావు తన పొలాన్ని అమ్ముకొని కుమార్తెకు వివాహం చేయాలని అనుకున్న సమయంలో పొలం నీది కాదంటూ అధికారులు అనడంతో ఆ చేనేత కుటుంబం ఆత్మహత్య చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై రిటైర్డ్ జడ్జి ప్రత్యేక కమిటీ చేత విచారణ జరిపించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతులకు ఒక్కొక్కరికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియో, మృతుడు సుబ్బారావు పెద్ద కుమార్తెకు ఉద్యోగం కల్పించాలని, తిరిగి పొలము వారికి చెందాలని నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎపి చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గజవల్లి వెంకటకృష్ణారావు, మంగళగిరి నియోజకవర్గ బి మోహన్ రావు, టిడిపి బీసీ సెల్ నాయకులు కే అంకమ్మరావు, దామర్ల రాజు పాల్గొన్నారు.




ప్రశంసా పత్రం అందుకున్న దుగ్గిరాల డాక్టర్

## దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యులకు ప్రశంసా పత్రం

ప్రజాశక్తి దుగ్గిరాల : అంతర్జాతీయ టీబి దినోత్సవం మార్చి 24ను పురస్కరించుకొని తెనాలి జిల్లా వైద్యశాలలో ఆదివారం జరిగిన జాతీయ క్షయ ఎలిమినేషన్ ప్రోగ్రాం కార్యక్రమంలో దుగ్గిరాల పిహెచ్సి డాక్టర్ మహమ్మద్ ఇజాస్ అబ్దుల్ రెహమాన్‌కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. క్రొత్త కేసుల నమోదు, టిబి వ్యాక్సిన్ బి సి జి సర్వేతో పాటు పాత కేసులను అత్యంత సమర్థవంతంగా వైద్యం చేసినందుకు హాస్పిటల్ ఆర్ యం ఓ డాక్టర్ మల్లికార్జున్ టీబి కంట్రోల్ వైద్యాధికారి డాక్టర్ రాధికలు ఈ ప్రశంస పత్రాన్ని అందజేశారు.



## వైభవంగా అమ్మవారి తిరునాళ్ల

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ : పొన్నూరు మండలం చింతలపూడి గ్రామంలోని శ్రీ మొగ ధారమ్మ తల్లి అమ్మవారి 35వ తిరునాళ్ల ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎలిశెట్టి నాగేశ్వరరావు, కొప్పిశెట్టి నాగేశ్వరరావు పర్యవేక్షణలో దేవరపు అన్నవరం ఆధ్వర్యంలో శ్రీ అమ్మవారి ఆల యంలో భక్తులు ప్రత్యేక పూజలు, అర్చనలు నేత్రపర్వంగా నిర్వ హించారు. చింతలపూడి పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్య లో భక్తులు తిరునాళ్లలో పాల్గొన్నారు. సోమవారం సాయ ంత్రం అమ్మవారి అన్నసంతర్పణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

# ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ

ప్రజాశక్తి-తెనాలి

ప్రపంచ క్షయవ్యాధి నిర్మూలన దినోత్సవ ర్యాలీ ఆదివారం పట్టణంలో నిర్వహించారు. స్థానిక జిల్లా వైద్యశాల క్షయ విభాగం వైద్యాధికారి డాక్టర్ రాధిక ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని ఆమెతో పాటు ఆర్ఎంఓ డాక్టర్ మల్లి ఖార్జున ప్రారంభించారు. పట్టణానికి చెందిన మార్త గ్రూప్ ఆఫ్ నర్సింగ్ విధ్యార్థులతో నిర్వహించిన ర్యాలీ జిజిహెచ్ నుంచి ప్రారంభమై పట్టణంలో కొనసాగింది. ఈ సందర్భంగా డాక్టర్ మల్లిఖార్జున మాట్లాడుతూ క్షయ వ్యాధికి కారణాలు, నియంత్రణ, నిర్మూలనకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ రాధిక మాట్లాడుతూ క్షయ వ్యాధి ఊపిరితిత్తులు, చర్మం, ఎముకలకు కూడా వ్యాపిస్తుందని, ఊపిరితిత్తులకు వ్యాపిస్తే మరింత ప్రమా దమని చెప్పారు. మార్త గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ వై.ఈశ్వర్ మాట్లాడుతూ మనిషిలో వ్యాధి నిరోధక శక్తి లోపిస్తే, క్షయ వ్యాధి సోకే ప్రమాదం ఉందన్నారు. అనంతరం క్షయ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహార కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దుగ్గిరాల పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ రెహమాన్, టిబి సూపర్‌వైజర్ పి.రవికుమార్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆదిలక్ష్మి, ఆరోగ్య సిబ్బంది ఎ.బాలచంద్రమౌళి, పద్మావతి, సిహచ్ ప్రసన్న, సుష్పలత, ఆలీఖాన్, మల్లిక పాల్గొన్నారు.




వ్యాధి నిర్మూలన ప్రతిజ్ఞ చేస్తున్న మార్త గ్రూప్ నర్సింగ్ విద్యార్థులు

## క్షయ వ్యాధి పై అవగాహన ర్యాలీ

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

క్షయ వ్యాధిని అవగాహన ద్వారా, క్రమం తప్పకుండా ఆరు నెలల పాటు మందులు వాడటం వల్ల సమూలంగా అరికట్టవచ్చని పొన్నూరు క్షయ నివారణ విభాగం వైద్యాధికారి డాక్టర్ జి అబ్రహం లింకన్ అన్నారు. ఆదివారం ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా పొన్నూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నుండి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీబీ మందులు వాడటం వల్ల మరణాల సంఖ్య గణనీయంగా తగ్గిందన్నారు. టీబీ రోగులకు ప్రభుత్వం పోషకాహారం తీసుకోవడానికి రూ. 500 అందజేస్తుందన్నారు. 60 సంవత్సరాలు నిండిన వ్యక్తులకు, వారి కుటుంబ సభ్యు లకు చిన్న పిల్లలకు బీసీజీ వ్యాక్సిన్ వేయటానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. దీనిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా కళ్లె పరీక్షలు చేయించుకోవాలన్నారు. నిర్ధారణ అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి డాక్టర్ అబ్రహం లింకన్ వివరించారు. కార్యక్రమంలో డాక్టర్ ఫిరోజ్, టిబి సూపర్వైజర్ షేక్ చాందిని, ఎం పి హెచ్ ఎస్ జి శ్రీనివాసరావు, కె మురళి, వి ప్రసాద్ రావు పాల్గొన్నారు.




## 5,6 జీవోలను రద్దు చేస్తాం : లోకేష్

ప్రజాశక్తి మంగళగిరి

టీడీపీ అధికారంలోకి రాగానే మోటారు రంగ కార్మికులను అన్నివిధాలా ఆదుకుంటామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఉండవల్లి నివాసంలో ఆటోనగర్ వర్కర్స్ యూనియన్, ఏపీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు, ఆటో కార్మికులు, ఆటో యూనియన్ ప్రతినిధులతో ఆదివారం లోకేష్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ఆటోనగర్లలో విలువైన స్థలాలను కాజేందుకే జగన్ ప్రభుత్వం జిఓ నెం.5,6లను తెచ్చిందన్నారు. లక్షలాదిమంది కార్మికుల జీవితాలతో ముడివడి ఉన్న ఆ రెండు జిఓలను అధికారంలోకి వచ్చినవెంటనే రద్దుచేస్తామని చెప్పారు. మంగళగిరి ఆటోనగర్‌ను విస్తరించి, నిజమైన లబ్ధిదారులకు స్థలాలు, షాపులు కేటాయిస్తాం. మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం. దేశంలో బెస్ట్ గా మంగళగిరి ఆటోనగర్ గా రూపుదిద్దుతాం అని అన్నారు. ఆటో డ్రైవర్లకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఏసీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధుల భేటీలో లోకేష్ మాట్లాడుతూ ఏసీ వర్కర్స్ కు మెరుగైన శిక్షణతో పాటు పనిముట్లు అందజేయడంతో పాటు చంద్రన్న బీమా సౌకర్యాన్ని కల్పిస్తామని తెలిపారు. నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని, మంగళగిరి నియోజకవర్గంలో పన్నుల భారం తగ్గిస్తామని, పెంచిన కరెంట్ ఛార్జీలను తగ్గించి పేదలపై భారం లేకుండా చేస్తామని లోకేష్ తెలిపారు. ఏసీ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తెస్తూ లేబర్ డిపార్ట్ మెంట్‌లో ఏపీ వర్కర్స్ ను కూడా చేర్చాలన్నారు. స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ నుంచి కూడా తమకు సహకారం అందడం లేదన్నారు. అసోసియేషన్ కు స్థలం ఇవ్వడంతో పాటు బీమా సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న నారాలోకేష్

ప్రజాశక్తి-తాడేపల్లి

మైనార్టీలకు అండగా ఉంటామని, టిడిపి మంగళగిరి నియోజకవర్గ అభ్యర్థి నారా లోకేష్ హామీనిచ్చారు. ఆదివారం అమరావతి కరకట్టపై గల ఉండవల్లిలోని ఆయన నివాసంలో వివిధ గ్రామాల నుంచి హాజరైన మైనార్టీ లతో మాట్లాడుతూ దేశంలో మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది మొట్టమొదటిగా తామేనని చెప్పారు. టిడిపిపై వైసిపి చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టల ఆదివారం

ప్రజాశక్తి - చేబ్రోలు

మండలంలోని కొత్త రెడ్డిపాలెం తెలుగు బాప్టిస్ట్ చర్చి సంఘంలో మట్టల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఏసుక్రీస్తు పునరుత్థాన దినముగా గుడ్ ఫ్రైడే తరువాత వచ్చే ఆదివారం రోజున ఈస్టర్ పండగను క్రైస్తవులు ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారు. అయితే గుడ్ ఫ్రైడే కి ముందు వచ్చే ఆదివారంను మట్ల ఆదివారం గా క్రైస్తవుల జరుపుకుంటారని సంఘ కాపరి దున్నా రాజేశ్వరరావు మరియు సండే స్కూలు టీచర్ మురికిపూడి బుజ్జిబాబు తెలిపారు. ఏసు ప్రభువుకి జేజేలు పలుకుతూ క్రైస్తవులు పట్టణాల్లో గ్రామాల్లో పల్లెల్లో పూలతో అలంకరించిన ఈతమట్లతో సంఘాల్లో ర్యాలీలుగా తిరిగి చర్చిలలో ప్రార్థనలు జరిపి ఘనంగా నిర్వహిస్తుంటమని తెలిపారు. పూలతో అలంకరించి ఈత మట్టలను చిన్నారులు చర్చిలకు వచ్చారు.

ప్రజాశక్తి మంగళగిరి

పార్క్ రోడ్డు లోని హోలీ లార్డ్ పెంతుకోస్తు చర్చి నందు మట్టల ఆదివారాన్ని పురస్కరించుకుని సండే స్కూల్ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సండే స్కూల్ టీచర్స్ జాయ్ నిస్సి, ప్రియా శిరీషా, బ్లేస్సి తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్

మట్టల ఆదివారం సందర్భంగా పెదనంది పాడు లో వివిధ క్రైస్తవ సంఘాల కు చెందిన చిన్నారులు. మహిళలు ఈత మట్టలకు పూలు అలంకరించి ఘనంగా భక్తి శ్రద్ధలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక లూథరన్ పరిశుద్ధ దేవాలయం పాస్టర్ దేవదానం మాట్లాడుతూ మట్టల ఆదివారం ప్రాధాన్యత గురించి వివరించారు.



## ఎన్నికల విభాగాలను పరిశీలించిన కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు


సిబ్బందితో మాట్లాడుతున్న కలెక్టర్

సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కలక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎలక్షన్ కో-ఆర్డినేషన్ సెక్షన్ , లీగల్‌సెల్ , మీడియా సర్టిఫికేట్ అండ్ మానిటరింగ్ కమిటీ విభాగాన్ని, సువిధ పోర్టల్ విభాగం, డీఆర్సీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఎన్నికల కంట్రోల్ రూమ్‌ను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి వారికి తగు సూచనలు అందజేశారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు ఎన్నికల విధులు నిర్వహించాల్సి ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల అధికారికి ప్రతి రోజు సమర్పించాల్సిన నివేదికలను నిర్ణీత సమయంలోపు పంపించాలని , వాటిని క్రోడీకరించి సంపూర్తి నివేదికను సమర్పించడం జరుగుతుందని తెలిపారు . ఈ కార్యక్రమంలో డీఆర్ఓ పెద్ది రోజా , డిప్యూటీ కలెక్టర్( ట్రైనీ) స్వాతి, కమిటీ ల నోడల్ అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లైయింగ్ స్క్వాడ్ సిబ్బందికి షోకాజు నోటీసులు

ప్రజాశక్తి-గుంటూరు : ఎన్నికల విధులు కేటాయించబడిన అది . కారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తీసుకు ంటామని నగర కమిషనర్, గుంటూరు తూర్పు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కీర్తి చేకూరి స్పష్టం చేశారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ఆన్‌లైన్ ద్వారా ఎన్నికలకు సంబం ధించి అందిన ఫిర్యాదులపై నిర్దేశిత సమయ ంలోపు స్పందించడంలో జాప్యంపై ఫ్లైయింగ్ స్క్వాడ్ టీంకు షోకాజ్ నోటీసులను జారీ చేశారు. 2024 సాదారణ ఎన్నికల్లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పటిష్టంగా అమలు చేయ డానికి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఫ్లైయింగ్ స్క్వాడ్‌లను నియమించామని తెలిపారు. గుంటూరు తూర్పు నియోజక వర్గంలో 24 గంటలు అందు బాటులో ఉండేలా 3 బృందాలను ఏర్పాటు చేశామని, అందులో షిఫ్ట్ 2 బందం ఆన్‌లైన్ ద్వారా అందిన ఫిర్యాదులను నిర్దేశిత సమయంలో పరిష్కారం చేయడంలో జాప్యం చేశారన్నారు. సదరు బృందంలోని పి.ఉమాదేవి, ఎం.ప్రమీల, కె.మహేష్, ఎస్.శ్రీనివాసరావు, వి.ఇందిర షోకాజు నోటీసులకు 24 గంటల్లో వివరణ ఇవ్వా లని ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఏ విధమైన నిర్లక్ష్యాన్ని సహించబోమని, విధుల్లో ప్రతి ఒక్కరూ అంకిత భావంతో ఉండాలన్నారు.

## భాష్యం బ్లూమ్స్‌లో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-గుంటూరు

విద్యారంగంలో పేరెన్నికగన్న భాష్యం విద్యా సంస్థలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేయడంతో పాటు, విద్యాసంస్థల ఎదుగుదలలో భాగమైన సిబ్బంది కోసం ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహించడం అభినందనీయమని జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ అన్నారు. అదివారం భాష్యం బ్లూమ్స్ క్యాంపస్‌లో భాష్యం గోపి, సరిపూడి హరిబాబు జ్ఞాపకార్థం నిర్వహించిన మెడికల్ క్యాంప్‌ను అయన ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిరణ్‌కుమార్ మాట్లాడుతూ భాష్యం విద్యాసంస్థల అభ్యున్నతికి ఎంతగానో కృషిచేసిన భాష్యం గోపి సంస్మరణార్థం భాష్యం పేరమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంప్ నిర్వహించడం ముదావహమన్నారు. విజయవాడ ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ జగదీప్‌గాంధీ మాట్లాడుతూ మెడికల్ క్యాంప్‌ల ద్వారా ముందస్తుగా వ్యాధిని నిర్ధారించి సరైన వైద్యాన్ని అందించడానికి, భవిష్యత్తులో రాబోయే వ్యాధుల నుంచి మనల్ని మనం కాపాడుకోవచ్చన్నారు. భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ మాట్లాడుతూ భాష్యం విద్యా సంస్థలకు మూలస్థంభాలైన భాష్యం గోపి, సరిపూడి హరిబాబును స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం ఈ మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందన్నారు.


వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న డాక్టర్ కిరణ్‌కుమార్, డాక్టర్ యశస్వి, భాష్యం రామకృష్ణ తదితరులు

తొలుత భాష్యం రామకష్ణ, డిఎంహెచ్‌ఓ డాక్టర్ కె.విజయలక్ష్మి, వైద్యులు భాష్యం గోపి, సరిపూడి హరిబాబు చిత్ర పటాలకు పూలమాలలు నివాళి అర్పించారు. ఈ మెడికల్ క్యాంప్‌లో గుండె, నరాలు, ఎముకలు, జీర్ణకోశ, జనరల్, షుగర్, స్త్రీలు, కంటి, చెవి, ముక్కు, గొంతు, పిల్లలు, చర్మ ఊపిరితిత్తులు, దంత సంబంధిత విభాగాలకు చెందిన వైద్యులు వైద్య సేవలందించారు. సుమారు 2500 మంది భాష్యం అధ్యాపక, సిబ్బందికి పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు రామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో భాష్యం డైరెక్టర్ హనుమంతరావు, ముఖ్య సలహాదారు మైఖేల్ రాజ్, మెడెక్స్ ప్రిన్సిపాల్ హరిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పివి రత్నం

## కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి-గుంటూరు

ది ఆల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆఫ్ గుంటూరు జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం స్థానిక గ్రాండ్ నాగార్జునా సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా 2024-27 సంవత్సరాలకు నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో తొలుత సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పివి రత్నం మాట్లాడుతూ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వ్యాపారులు దేశవ్యాప్తంగా 140 కోట్ల ప్రజల ఆరోగ్యం కోసం లక్షలాది షాపుల ద్వారా అందిస్తున్న సేవలు ప్రభుత్వాలు వ్యాపార దృక్పథంతోనే చూడటం విచారకరమన్నారు. కార్పొరేట్ వ్యాపారులు పోటీతో హోల్ సేలర్లు, రిటైలర్లు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నా తమ దగ్గరకు వచ్చే సామాన్య ప్రజలకు స్నేహితునిగా ప్రేమతో సేవలు అందించాలని కోరారు. మెడికల్ షాపులు సేవా కేంద్రాలుగా భావించి కరెంటు బిల్లులలో రాయితీ, పన్నులలో రాయితీలు ఇవ్వాలని కోరారు. జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ వి.బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మెడికల్ షాపుల వ్యాపారులు తమ దగ్గరకు వచ్చే రోగులకు లాభాలను కొంత తగ్గించుకొని సామాజిక బాధ్యతతో నాణ్యమైన వాటిని మాత్రమే అందించాలని కోరారు.సభకు కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కేపీ రంగారావు అధ్యక్షత వహించగా కార్యక్రమంలో చార్టెర్డ్ అకౌంటెంట్ పవన్ కుమార్, టీవీ సుబ్రహ్మణ్యం, అసోసి యేషన్ సభ్యులు పాల్గొన్నారు. నూతన కమిటీ జిల్లా అధ్యక్షులుగా గార్లపాటి ఆది నారాయణ, కార్యదర్శులు కె.చంద్రశేఖర్‌రావు, కోశాధికారిగా బి.వెంకట ప్రసాద్‌తోపాటు, కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నారు.

## సహజ, మానవ వనరుల్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

'లఘు ఉద్యోగ భారతి' రాష్ట్రస్థాయి సమావేశం ఆదివారం స్థానిక అరండల్ పేటలోని యోగిభవన్‌లో రాష్ట్ర జనరల్ సెక్రెటరీ తులసి యోగీష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లఘు ఉద్యోగ భారతి నేషనల్ సంఘటన్ మంత్రి ప్రకాష్‌చంద్ర, నేషనల్ వైస్ ప్రెసిడెంట్, నేషనల్ ఈఎస్ఐ బోర్డు మెంబెర్ హరిహరన్ రామమూర్తి, నేషనల్ వర్కింగ్ కమిటీ సభ్యులు అనంత్ గోటేటి, అన్నే కష్ణబాలాజీ, స్టేట్ ప్రెసిడెంట్ ఎం. వెంకటేశ్వరరావు, తులసి గ్రూప్ చైర్మన్ తులసి రామచంద్ర ప్రభు హాజరయ్యారు. ఈ సందర్భంగా తులసి యోగీష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాల్లో ఎన్నో సహజ, మానవ వనరులు ఉన్నాయని, తయారీ, సర్వీస్, ఎగుమతి రంగాలకు అనుకూలంగా ఉందన్నారు. రాబోయే 5 ఏళ్లలో దేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే అన్ని రాష్ట్రాలు అభివద్ధి చెందాలని, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ సమగ్రాభివద్ధి చెందాలన్నారు. ఆ దిశగా లఘు ఉద్యోగ భారతి ద్వారా వున్న వనరులను, అవకాశాలను ఉపయోగించుకుని ప్రగతిని సాధించాలని సూచించారు. ప్రకాష్‌చంద్ర మాట్లాడుతూ కష్టపడే


ప్రకాష్‌చంద్రను సన్మానిస్తున్న తులసీ యోగీష్ తదితరులు

తత్వం దేశ సంస్కృతిలోనే ఉందని, కుటీర, చిన్నతరహా పరిశ్రమల స్థాపన, వాటికి కావాల్సిన ఆర్థిక వనరులు, అనుమతుల కోసం ఏ ప్రభుత్వ విభాగాలను సంప్రదించాలి, చేతి వృత్తుల కళాకారులు వారి ఉత్పత్తుల మార్కెటింగ్ ఏ విధంగా పెంపొందించు కోవాలి అనే అంశాలపై వివరణ ఇచ్చారు. ఏ.పీ. షూ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చుక్కపల్లి అరుణ్‌కుమార్ పాదరక్షల ఉత్పత్తిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రాన్ని ప్రకాష్‌చంద్రకు అందజేశారు. తులసి రామచంద్రప్రభు మాట్లాడుతూఉత్పత్తిదారుడు కేవలం ఒక వస్తువు తయారు చేయటంతోనే తృప్తి పడకూడదని, నిరంతరం పరిశోధన చేస్తూ కొత్త వస్తువులను తయారు చేసుకుంటూ, అభివృద్ధి సాధించాలన్నారు.



మాట్లాడుతున్న గురుమూర్తి

## సాధారణ బీమా పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ రంగ బ్యాంకులు, భీమా కంపెనీల విశ్రాంత ఉద్యోగులకు ఇస్తున్నట్లే సాధారణ బీమా విశ్రాంత ఉద్యోగులకు కూడా పెన్షన్, ఇతర సదుపాయాల విషయంలో సమానత్వాన్ని ప్రదర్శించేటట్లు జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నట్లు సాధారణ బీమా పెన్షనర్ల సంఘం జాతీయ నాయకులు గురుమూర్తి పేర్కొన్నారు. ఆదివారం స్థానిక నగరాలు, పాండు రంగనగర్, నవీన విద్యాసంస్థల ప్రాంగణంలో అసోసియేషన్ రెండవ వార్షిక సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గద్దె పానకాలరావు సభకు అధ్యక్షుత వహించగా మన్నవ సాంబశివరావు కార్యదర్శి నివేదికను సమర్పించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జాతీయ నాయకులు గురుమూర్తి మాట్లాడుతూ సాధారణ బీమా సంస్థలు నాలుగింటిని విలీనం చేయాలని, బీమా పరిశ్రమకు రక్షణ కల్పించాలని, సాధారణ బీమా ఉద్యోగుల వేతన సవరణను సత్వరమే చేయాలని ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నట్లు వివరించారు. సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో సాధారణ బీమా మహిళా పెన్షనర్ల సంఘం సామాజిక బాధ్యతతో చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఈ సందర్భంగా మహిళా పెన్షనర్లు ఇందిరా, ప్రేమజ్యోతి , శారదను ఘనంగా సత్కరించారు. సాధారణ బీమా పెన్షనర్లకు ఉద్యోగులకు జీతాలు పెరిగినప్పుడు పెన్షన్ అప్డేషన్ ఇవ్వాలని, ఫ్యామిలీ పెన్షన్ 30శాతం పెంచాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. కార్యక్రమంలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పీవీ సుబ్బారావు, కార్యదర్శి సాల్మన్ రాజు, కోశాధికారి కష్ణారావు, ఆదినారాయణ, వై.చిన్నపరెడ్డి, జిల్లా విశ్రాంత ఉద్యోగులు మహిళా ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలపై టిడిపి తప్పుడు ప్రచారం

**మంత్రి విడదల రజిని**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వైసిపి హయంలో అమలు చేసిన సంక్షేమ పథకాలపై టిడిపి ప్రజలను తప్పుదోవ పట్టిస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని తెలిపారు. టిడిపి గెలిస్తే తమకు ఈ పథకాలు అందవని ఇప్పటికే ప్రజలంతా మరో సారి వైసిపిని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని ఆమె చెప్పారు. స్థానిక దేవాపురంలో ఆదివారం పశ్చిమ నియోజకవర్గం వైసిపి కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. పేదలకు ఆర్థిక భరోసా తమ ప్రభుత్వంలో లభించిందని ఈ విషయంలో పేద ప్రజలకు స్పష్టత ఉందని, ప్రతిపక్షాలు ఎన్ని కూటములు కట్టినా పేదలంతా వైసిపిని ఓడించలేరన్నారన్నారు. 2019లో బిజెపిని ఇష్టారాజ్యంగా తిట్టిన చంద్రబాబు ఇప్పుడు రాష్ట్ర ప్రయోజనాల కోసం పొత్తు పెట్టుకున్నట్టు చెబుతున్నారని ఐదేళ్ల క్రితం రాష్ట్ర ప్రయోజనాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. చంద్రబాబు హయంలో గుంటూరును అస్తవ్యస్తంగా మార్చారని గత ఐదేళ్లలో రహదారులన్నీ అందంగా తీర్చిదిద్దామని తెలిపారు. అన్ని ప్రధాన రహదారులు నిర్మాణం చేశామని, ఉద్యాన వనాలను అభివృద్ధి చేశామని, గాంధీ పార్కును అత్యాధు నికంగా తీర్చిదిద్దామని, శిల్పారామంను అభి వృద్ధి చేశామన్నారు.


మాట్లాడుతున్న విడదల రజనీ


కేక్ కట్ చేస్తున్న పెమ్మసాని, మాధవి

## యువత రాజకీయాల్లోకి రావాలి

**పెమ్మసాని చంద్రశేఖర్, పిడుగురాళ్ల మాధవి పిలుపు**

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉద్యోగ, ఉపాధి భరోసా ఇవ్వని వైసిపిని ఓడిచేందుకు యువతీ, యువకులకు ముందుకు రావాలనిగుంటూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి పిడుగురాళ్ల మాధవి పిలుపునిచ్చారు. తెలుగు యువత ఆధ్వర్యంలో టిడిపి జిల్లా కార్యాలయంలో ఆదివారం మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఎంపి జయదేవ్ గల్లా జయదేవ్ జన్మదినం సందర్భంగా రావిపాటి సాయి కృష్ణ ఏర్పాటు చేసిన కేక్‌ను వారు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భముగా పెమ్మసాని మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాలని కోరారు. రాజకీయాల పట్లఉన్న ప్రతికూల ధోరణిని విడనాడాలన్నారు. టిడిపి అభ్యర్థి మాధవి, పశ్చిమ టిడిపి సీనియర్ నాయకుడు కోవెలమూడి రవీంద్ర, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు రావిపాటి సాయి కష్ణ, తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు షేక్ ఫిరోజ్, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఆడకా శ్రీనివాస్ రావు,జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు పాల్గొన్నారు.